www.epaper.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

ఆదివారం 16 నవంబర్ 2025

సంగారెడ్డి సంచిక : 79 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

### యాపిల్‌ను వీడనున్న టిమ్ కుక్.. ఆయన తర్వాత సీఈవో ఎవరు..?

ప్రపంచంలోనే అతిపెద్ద సంస్థ, ఐఫోన్ తయారీ దిగ్గజం యాపిల్ ను టిమ్ కుక్ త్వరలోనే వీడే అవకాశం కనిపిస్తోంది. టిమ్ కుక్ ఈ నెలలో 65 ఏళ్లు పూర్తి చేసుకోబోతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన యాపిల్ సీఈవో బాధ్యతల నుంచి వైదొలగనున్నట్లు తెలుస్తోంది. దీంతో టిమ్ కుక్ తర్వాత యాపిల్‌కు తదుపరి సీఈవో ఎవరు? అన్న చర్చ మొదలైంది. టిమ్ కుక్ వారసుడిగా ఎవరు రానున్నారు..? అన్న అంశం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో సీఈవో రేసులో సంస్థలో పనిచేస్తున్న జాన్ టర్నస్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.

# ముహూర్తం ఖరారు?

## సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్‌కు లైన్ క్లియర్



- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయం అధికార కాంగ్రెస్ ప్రభుత్వానికి ఊహించని ఉత్సాహం
- రాజకీయంగా కొత్త బలాన్ని ఇచ్చిన ఉప ఎన్నిక
- ఈ గెలుపును పునాదిగా చేసుకుని.. స్థానిక సంస్థలకు
- ఈ మేరకు ఈ నెల 17వ తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం
- స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకునే అవకాశాలు



ప్రభుత్వం ఇక స్థానిక సంస్థల ఎన్నికలకు పూర్తి స్థాయిలో సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా.. గ్రామీణ ప్రాంతాల్లో తమ పట్టును మరింత బలోపేతం చేసుకోవడానికి ఈ ఎన్నికలను ఒక సువర్ణావకాశంగా కాంగ్రెస్ భావిస్తోంది. ఈ మేరకు ఈ నెల 17వ తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. దీనిలో స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బీసీ (వెనుకబడిన తరగతుల) రిజర్వేషన్ల అంశం ప్రభుత్వం ముందు ఉన్న అతిపెద్ద సవాలుగా మారింది. - మిగతా3లో



## కాంగ్రెస్‌ను ఎవరూ కాపాడలేరు

- సూరత్ సభలో ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యలు..
- బీహార్ ప్రజలను కలవకుండా సూరత్‌ను వదిలి వెళ్తే.. ప్రయాణం వృథా అయినట్లుగా అనిపిస్తుంది
- బీహారీ సోదరుల మధ్యకు వచ్చి ఈ విజయోత్సవంలో భాగం కావడం తన బాధ్యత
- బీహార్ ప్రజలకు రాజకీయాలు నేర్పించాల్సిన అవసరం లేదు
- వారు ప్రపంచానికి రాజకీయాలు నేర్పిస్తారు



## ప్రాణాలు తీస్తున్న ఓవర్ స్పీడ్

- మరణిస్తున్న వారిలో యువతే అధికం
- ఖరీదైన బైక్‌లపై వేగంగా వెళ్లి మృత్యువు ఒడిని చేరుతున్న యువత
- బాలలకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహించిన వారిపైనా కేసులు
- ట్రాఫిక్ నిబంధన ఉల్లంఘిస్తే కోర్టులో రూ.25 వేల వరకు జరిమానా

# నవీన్ యాదవ్‌కు రాహుల్ అభినందనలు

### రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి భేటీ..

### జూబ్లీహిల్ కొత్త ఎమ్మెల్యే నవీన్ యాదవ్ హాజరు



జూబ్లీహిల్స్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో ఢిల్లీలో సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధించిన మరుసటి రోజే ఈ భేటీ జరగడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కీలక సమావేశంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా పాల్గొన్నారు. తెలంగాణ నుంచి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, జూబ్లీహిల్స్ నూతన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఈ భేటీకి హాజరయ్యారు. - మిగతా3లో



## ఈ దేశ పౌరుడిగా జీవించేందుకు ఓటు హక్కు చాలా అవసరం

- ఓటు హక్కు: జెన్ జెడ్ యువతకు నటుడు విజయ్ కీలక సందేశం
- వీడియోను విడుదల చేసిన నటుడు విజయ్
- ఓటరు జాబితాలో పేర్లు ఉన్నాయో లేదో చూసుకోవాలని సూచన
- రాజ్యాంగం ఇచ్చిన అతి ముఖ్యమైన హక్కులలో ఓటు హక్కు ఒకటి అన్న విజయ్

ఆ రంగాలపై తెలంగాణ

## సర్కార్ ఫోకస్..

- రాబోయే రోజుల్లో వేలల్లో ఉద్యోగాలు!
- తెలంగాణను 2030 నాటికి దేశ 'ఏఐ' ఇంజిన్ రాజధాని'గా తీర్చిదిద్దాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ స్పష్టమైన దిశ
- అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

# హైవేలపై ప్రమాదాలకు చెక్

- హైదరాబాద్-విజయవాడ రూట్‌లో 60 అండర్‌పాస్ బ్రిడ్జిలు!
- 2కిలోమీటర్లకు ఒకటి చొప్పున ఏర్పాటు!
- రెండు వరుసల రోడ్డును నాలుగు చేసేందుకు గ్రీన్ సిగ్నల్
- హైదరాబాద్ - విజయవాడ మార్గంలో ప్రమాదాల నివారణకు చర్యలు
- 60 అండర్ పాస్ వంతెనల ఏర్పాటుకు ప్రణాళికలు
- నాలుగు వరుసల హైవేలో చేసిన తప్పిదాలను 6 వరుసల్లో చేయకుండా ఎన్‌హెచ్ఏఐ చర్యలు



హైదరాబాద్/విజయవాడ

తెలంగాణ, ఏపీ రాష్ట్రాల మధ్య హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ఏదోచోట నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఇందుకు ముఖ్య కారణం నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణంలో చోటుచేసుకున్న లోపాలే. ఎన్నో ఏళ్ల పోరాటాల ఫలితంగా యూపీఏ సర్కారు 2010లో రెండు వరుసల రోడ్డును నాలుగు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. హైవే నిర్మాణ సమయంలో రాజకీయ జోక్యం పెరిగింది. నేతలు తమకు కావాల్సిన చోటల్లా రహదారిని మలుపులు తిప్పేశారు. పట్టణాల్లో అండర్‌పాస్‌లను నిర్మించాల్సి ఉన్నప్పటికీ ఊళ్లు రెండుగా చీలిపోతాయంటూ నేతలు చేసిన ఆందోళనలతో ప్రతిపాదనలను పక్కన పెట్టి చౌటుప్పల్, చిట్యాల, నందిగామ, కంచికచర్లలలో నేరుగా హైవేను నిర్మించారు. గ్రామాల స్టేజీ కూడళ్లలోను అండర్‌పాస్‌లు లేకుండా జాతీయ రహదారిని నెలకొల్పారు. నాలుగు వరుసల హైవేలో చేసిన తప్పిదాలను 6 వరుసల్లో చేయకుండా నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ) ఇప్పుడు చర్యలు చేపడుతోంది. హైవేను దాటే ద్విచక్రవాహనదారులు, పాదచారులు ప్రమాదాల - మిగతా3లో

## నౌగామ్‌లో పేలుడు ఉగ్రకుట్ర కాదు.. ప్రమాదమే

- శాంపిల్స్ తీస్తుండగా భారీ విస్ఫోటనం
- ఈ దాడి తమ పనేనని ప్రకటించిన జైషేకు చెందిన అనుబంధ సంస్థ
- ఉగ్రవాద సంస్థ ప్రకటనను ఖండించిన డీజీపీ



# కాంగ్రెస్‌ను ఎవరూ కాపాడలేరు

**సూరత్:** బీహార్ ఎన్నికలు కులతత్వ విషాన్ని తిరస్కరించాయని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. గుజరాత్ సూరత్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతిపక్షాలపై విరుచుకుపడుతూనే.. గుజరాత్‌లో నివసిస్తున్న బీహార్ ప్రజలను ఆయన పలకరించారు. ప్రధాని మాట్లాడుతూ.. బీహార్ ప్రజలను కలవకుండా సూరత్‌ను వదిలి వెళ్తే.. ప్రయాణం వృథా అయినట్లుగా అనిపిస్తుందన్న ఆయన.. గుజరాత్‌లో ముఖ్యంగా సూరత్‌లో నివసిస్తున్న బీహారీ సోదరుల మధ్యకు వచ్చి ఈ విజయోత్సవంలో భాగం కావడం తన బాధ్యత అన్నారు. బీహార్ ప్రజలకు రాజకీయాలు నేర్పించాల్సిన అవసరం లేదని, వారు ప్రపంచానికి రాజకీయాలు నేర్పిస్తారన్నారు.

బీహార్ కుల ఆధారిత రాజకీయాలను తిరస్కరించిందన్న ఆయన.. బీహార్ నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిందని చెప్పారు. ఎక్కడికి వెళ్లినా బీహార్ ప్రతిభను చూస్తారన్నారు. మా ప్రాథమిక ఆలోచన దేశం ముందు అని.. గత రెండు సంవత్సరాలుగా ఈ బెయిలబుల్ నాయకులు బీహార్‌కు వెళ్లి కులతత్వాన్ని ప్రకటిస్తున్నారని విమర్శించారు. తమ శక్తినంతా ఉపయోగించి కులతత్వ విషాన్ని వ్యాప్తి చేయడానికి ప్రయత్నించారని.. కానీ ఈ బీహార్ ఎన్నికలు ఈ కులతత్వ విషాన్ని పూర్తిగా తిరస్కరించారన్నారు. ఈ ఎన్నికల్లో, విజయవంతమైన ఎన్‌డీఏ కూటమికి, ఓడిపోయిన మహా కూటమికి మధ్య 10 శాతం ఓట్ల తేడా ఉందని.. ఇది



ముఖ్యమైన విజయమన్నారు. దీని అర్థం సాధారణ ఓటర్లు ఏకగ్రీవంగా ఓటు వేశారని.. ఇది బీహార్ అభివృద్ధి పట్ల ఉన్న మక్కువను ప్రతిబింబిస్తుందన్నారు. ఎన్నికల్లో యువత, మహిళలు ప్రతిపక్ష పార్టీలకు సరైన ఇచ్చారని.. బీహార్ ప్రజలు అభివృద్ధి ఎజెండాను ఆమోదిస్తూ ప్రతిపక్షాన్ని పూర్తిగా తిరస్కరించారని.. సూరత్‌లో పనిచేస్తున్న బీహార్ ప్రజలకు ఇక్కడ పూర్తి హక్కులు ఉన్నాయన్నారు.

ఈ సందర్భంగా మోదీ వక్ఫ్ చట్టాన్ని ప్రస్తావించారు. ఇళ్లను అక్రమంగా ఆక్రమించి వక్ఫ్ ఆస్తులుగా మార్చారని.. తమిళనాడులో మొత్తం గ్రామాలను వక్ఫ్ ఆస్తులుగా మార్చారని ఆరోపించారు. అందుకే పార్లమెంటులో వక్ఫ్ చట్టాన్ని ప్రవేశపెట్టామన్నారు. బీహార్ ఎన్నికల సమయంలో ఈ హామీదారులు, వారి మిత్రులు (ప్రతిపక్షాలు) వక్ఫ్ చట్టాన్ని బహిరంగంగా చించివేశారని.. వారు అధికారంలోకి వస్తే వక్ఫ్ చట్టాన్ని అమలు చేయడానికి అనుమతి ఇవ్వమని చెప్పారని.. బీహార్ ప్రజలు కూడా ఈ మత రాజకీయాలను ఓడించారని ప్రధాని పేర్కొన్నారు. ఇప్పుడు కాంగ్రెస్‌ను ఎవరూ రక్షించలేరన్న ప్రధాని.. ఈ దేశం ముస్లిం లీగ్-మావోయిస్ట్ కాంగ్రెస్‌ను తిరస్కరించిందన్నారు. కాంగ్రెస్ చర్యలతో దేశం అసంతృప్తిగా ఉందని.. ఇకపై కాంగ్రెస్‌ను ఎవరూ కాపాడలేరన్నారు.

**బుల్లెట్ ట్రైన్ స్టేషన్‌ను పరిశీలించిన ప్రధాని మోదీ**

ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ(నవంబర్ 15, శనివారం) గుజరాత్‌లో పర్యటించారు. నర్మాదా దేవ్‌మోగ్రా ఆలయంలో మోదీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిర్సా ముండా జయంతి వేడుకలకు ప్రధాని హాజరయ్యారు. రూ.9,700 కోట్ల అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఉదయం సూరత్ విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని.. నిర్మాణంలో ఉన్న బుల్లెట్ ట్రైన్ స్టేషన్‌ను సందర్శించి.. ముంబై-అహ్మదాబాద్ హై-స్పీడ్ రైలు కారిడార్ పురోగతిని సమీక్షించారు. ఎంఏహెచ్‌ఎస్‌ఆర్ భారతదేశం లోని అత్యంత ప్రతిష్టాత్మక మౌలిక వసతుల ప్రాజెక్టులలో ఒకటి. ఇది సుమారు 508 కి.మీ. పొడవు.

అందులో 352 కి.మీ. గుజరాత్, దాద్రా-నగర్ హవేలీలో, 156 కి.మీ. మహారాష్ట్రలో ఉంది. ఈ కారిడార్ సబర్మతి, అహ్మదాబాద్, ఆనంద్, వడోదరా, భరూచ్, సూరత్, బిలిమోరా, వాపి, బోయిసర్, విరార్, థానే, ముంబై వంటి ప్రధాన నగరాలను కలుపుతుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునిక ఇంజనీరింగ్ సాంకేతికతతో నిర్మాణం జరుగుతోంది.

# ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీ నామమాత్రమే

**న్యూఢిల్లీ :** ఎన్నికల సంఘం ప్రకారం, 2014 నుంచి 2025 వరకు భారతదేశంలో 66 పూర్తి రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి.'అసెంబ్లీ ఎన్నికలు' అనే పదం ప్రధానంగా పూర్తి రాష్ట్ర ఎన్నికలకు ఉపయోగిస్తారు. బిహార్- 243 స్థానాల్లో ఎన్డీఏ 202 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, కాంగ్రెస్ 5 స్థానాల్లో ఉంది.ఢిల్లీ- 70 స్థానాల్లో బీజేపీ 48 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలుచుకోలేదు. ఆంధ్రప్రదేశ్- 175 స్థానాల్లో టీడీపీ కూటమి 164 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలుచుకోలేదు. అరుణాచల్ ప్రదేశ్- 60 స్థానాల్లో బీజేపీ 46 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 1 సీటు గెలుచుకుంది.ఒడిశా- 147 స్థానాల్లో బీజేపీ 78 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 14 సీట్లు గెలుచుకుంది.సిక్కిం- 32 స్థానాల్లో ఎస్‌కేఎం 19 సీట్లు, కాంగ్రెస్ ఒక్క సీటు మాత్రమే గెలుచుకుంది.హర్యానా- 90 స్థానాల్లో బీజేపీ 48 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 20 సీట్లు మాత్రమే గెలుచుకుంది.మహారాష్ట్ర- 288 స్థానాల్లో బీజేపీ నేతృత్వంలోని కూటమి 230 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 16 సీట్లు గెలుచుకుంది.జార్ఖండ్- 81 స్థానాల్లో జేఎంఎం కూటమి 47 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 15 సీట్లు గెలుచుకుంది.జమ్మూ కాశ్మీర్- 90 స్థానాల్లో ఎన్‌సీ 42 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ కేవలం 6 సీట్లు మాత్రమే గెలుచుకుంది.మేఘాలయ- 60 స్థానాల్లో ఎన్డీఏ 31 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 4 సీట్లు మాత్రమే గెలుచుకుంది. నాగాలాండ్- 60 స్థానాల్లో ఎన్డీఏ 37 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలుచుకోలేదు.కర్ణాటక- 224 స్థానాల్లో కాంగ్రెస్ 135 సీట్లు గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.మధ్యప్రదేశ్- 230 స్థానాల్లో బీజేపీ 163 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 66 సీట్లు గెలుచుకుంది. రాజస్థాన్- 200 స్థానాల్లో బీజేపీ 115 గెలుచుకోగా, కాంగ్రెస్ 69 సీట్లు గెలుచుకుంది.ఛత్తీస్‌గఢ్- 90 స్థానాల్లో బీజేపీ 54 గెలుచుకోగా, కాంగ్రెస్ 35 సీట్లు గెలుచుకుంది.తెలంగాణ- 119 స్థానాల్లో కాంగ్రెస్ 64 సీట్లు గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.మిజోరం- 40 స్థానాల్లో జోరాం పీపుల్స్ మూవ్‌మెంట్ 27 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ కేవలం 1 సీటు మాత్రమే గెలుచుకుంది. గోవా- 40 స్థానాల్లో బీజేపీ 20 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ కేవలం 3 సీట్లు మాత్రమే గెలుచుకుంది.మణిపూర్- 60 స్థానాల్లో బీజేపీ 32 సీట్లు, కాంగ్రెస్ కేవలం 5 సీట్లు మాత్రమే గెలుచుకుంది. ఉత్తరాఖండ్- 70 స్థానాల్లో బీజేపీ 47 సీట్లు, కాంగ్రెస్ 19 సీట్లు గెలుచుకుంది.పంజాబ్- 117 స్థానాల్లో ఆప్ 92 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 18 సీట్లు గెలుచుకుంది.ఉత్తరప్రదేశ్- 403 స్థానాల్లో బీజేపీ 255 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 62 సీట్లు గెలుచుకుంది.గుజరాత్- 182 స్థానాల్లో బీజేపీ 156 సీట్లు, కాంగ్రెస్ కేవలం 4 సీట్లు మాత్రమే గెలుచుకుంది. హిమాచల్ ప్రదేశ్- 68 స్థానాల్లో కాంగ్రెస్ 40 సీట్లు గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.పశ్చిమ బెంగాల్- 294 స్థానాల్లో టీఎంసీ 213 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలుచుకోలేదు.అస్సాం- 126 స్థానాల్లో



బీజేపీ 60 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 29 సీట్లు గెలుచుకుంది.కేరళ- 140 స్థానాల్లో ఎల్‌డీఎఫ్ 99 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 21 సీట్లు గెలుచుకుంది.తమిళనాడు- 234 స్థానాల్లో డీఎంకే 133 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ కేవలం 3 సీట్లు మాత్రమే గెలుచుకుంది.పుదుచ్చేరి- 30 స్థానాల్లో ఎన్డీఏ 16 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ కేవలం 2 సీట్లు మాత్రమే గెలుచుకుంది.ఢిల్లీ- 70 స్థానాల్లో ఆప్ 62 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలుచుకోలేదు.బిహార్- 243 స్థానాల్లో ఎన్డీఏ 125 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 19 సీట్లు మాత్రమే గెలుచుకోగ లిగింది. ఆంధ్రప్రదేశ్- 175 స్థానాల్లో వైఎస్‌ఆర్-కాంగ్రెస్ 151 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ ఖాతా తెరవలేదు. అరుణాచల్ ప్రదేశ్- 60 స్థానాల్లో బీజేపీ 41 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ కేవలం 1 సీటు మాత్రమే గెలుచుకుంది.ఒడిశా- 147 స్థానాల్లో బీజూ జనతాదళ్ 112 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ కేవలం 14 సీట్లు మాత్రమే గెలుచుకుంది.సిక్కిం- 32 స్థానాల్లో ఎస్‌కేఎం 17 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలుచుకోలేదు. మహారాష్ట్ర- 288 స్థానాల్లో బీజేపీ 132 సీట్లు, కాంగ్రెస్ కేవలం 16 సీట్లు మాత్రమే గెలుచుకున్నాయి.జార్ఖండ్- 81 స్థానాల్లో జేఎంఎం 30 సీట్లు, కాంగ్రెస్ 16 సీట్లు గెలుచుకున్నాయి.కర్ణాటక- 224 స్థానాల్లో బీజేపీ 104 సీట్లు గెలుచుకుంది. కాంగ్రెస్ 78 సీట్లు గెలుచుకుని కూటమిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.త్రిపుర- 60 స్థానాల్లో బీజేపీ 36 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ కేవలం 1 సీటు మాత్రమే గెలుచుకుంది.మధ్యప్రదేశ్- 230 స్థానాల్లో కాంగ్రెస్ 114 సీట్లు గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.ఛత్తీస్‌గఢ్- 90 స్థానాల్లో కాంగ్రెస్ 60 సీట్లు గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.రాజస్థాన్- 200 స్థానాల్లో కాంగ్రెస్ 99 సీట్లు గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.గోవా- 40 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ 13 సీట్లు గెలుచుకుని కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగా, కాంగ్రెస్ 17 సీట్లు గెలుచుకుంది.మణిపూర్- 60 స్థానాల్లో బీజేపీ 21 సీట్లు గెలుచుకుని కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగా, కాంగ్రెస్ 28 సీట్లు గెలుచుకున్నా అధికారంలోకి రాలేదు.ఉత్తరప్రదేశ్- 403 స్థానాల్లో బీజేపీ 312 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ కేవలం 7 సీట్లు మాత్రమే గెలుచుకుంది.ఉత్తరాఖండ్- 70 స్థానాల్లో బీజేపీ 57 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 11 సీట్లు గెలుచుకుంది.పంజాబ్- 117 స్థానాల్లో కాంగ్రెస్ 77 సీట్లు గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.హిమాచల్ ప్రదేశ్- 68 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ 44 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 21 సీట్లు మాత్రమే గెలుచుకోగలిగింది.గుజరాత్- 182 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ 99 సీట్లు, కాంగ్రెస్ కేవలం 80 సీట్లు మాత్రమే గెలుచుకున్నాయి.2016లో అస్సాం- 126 స్థానాల్లో బీజేపీ 86 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ కేవలం 25 సీట్లు మాత్రమే గెలుచుకుంది.కేరళ- 140 స్థానాల్లో ఎల్‌డీఎఫ్ 91 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలుచుకోలేదు. తమిళనాడు- 232 స్థానాల్లో ఏఐఏడీఎంకే 136 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ కేవలం 8 సీట్లు మాత్రమే గెలుచుకుంది.పశ్చిమ బెంగాల్- 294 స్థానాల్లో టీఎంసీ 211 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ ఖాతా తెరవలేదు.పుదుచ్చేరి- 30 స్థానాల్లో ఎన్డీఏ 17 సీట్లు, కాంగ్రెస్ 15 సీట్లు గెలుచుకున్నాయి.2015లో 2 అసెంబ్లీ ఎన్నికలుఢిల్లీ- 70 స్థానాల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) 67 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలుచుకోలేదు.బిహార్- 243 స్థానాల్లో మహాకూటమి 178 సీట్లు గెలుచుకోగా, అప్పుడు కూడా కాంగ్రెస్ ఖాతా తెరవలేదు.2014లో 8 అసెంబ్లీ ఎన్నికలుఆంధ్రప్రదేశ్- 175 స్థానాల్లో వైఎస్‌ఆర్-కాంగ్రెస్ 67 సీట్లు గెలుచుకుంది. కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలుచుకోలేదు.అరుణాచల్ ప్రదేశ్- 60 స్థానాల్లో కాంగ్రెస్ 42 సీట్లు గెలుచుకుంది.ఒడిశా- 147 స్థానాల్లో బీజూ జనతాదళ్ 117 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ కేవలం 16 సీట్లు మాత్రమే గెలుచుకుంది.సిక్కిం- 32 స్థానాల్లో సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్ 22 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ ఖాతా తెరవలేదు.హర్యానా- 90 స్థానాల్లో బీజేపీ 47 సీట్లు గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగా, కాంగ్రెస్ 15 సీట్లు గెలుచుకుంది.మహారాష్ట్ర- 288 స్థానాల్లో బీజేపీ 122 గెలుచుకోగా, కాంగ్రెస్ 42 సీట్లు గెలుచుకుంది.జార్ఖండ్- 81 స్థానాల్లో బీజేపీ 37 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ కేవలం 6 సీట్లు మాత్రమే గెలుచుకుంది.జమ్మూ కాశ్మీర్- 87 స్థానాల్లో పీడీపీ 28 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ కేవలం 7 సీట్లు మాత్రమే గెలుచుకోగలిగింది.ఎన్నికల సంఘం వెబ్‌సైట్ ప్రకారం, గత 11 ఏళ్లలో 66 పూర్తి అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. వీటిలో కాంగ్రెస్ మొత్తం 8 ఎన్నికల్లో గెలిచింది. 58 ఎన్నికల్లో ఓడిపోయింది. ఇక్కడ ఓటమి అంటే మెజారిటీ రాకపోవడం లేదా కూటమికి నాయకత్వం వహించకపోవడం. ఓటు వాటా సగటున 19% ఉంది, కానీ సీట్ల మార్పిడి తగ్గింది. బీజేపీ ప్రభ, ప్రాంతీయ పార్టీల బలం, సంస్థాగత బలహీనత కాంగ్రెస్‌ను ఓడిపోయిన పార్టీగా మార్చాయి.

# పీకే ..పీకేందేమి లేదు

**పాట్నా :** ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ తన సొంత జన్ సూరజ్ పార్టీతో బీహార్ ఎన్నికల్లో పోటీ చేసి ఘోరంగా విఫలమయ్యారు. గతంలో అనేక పార్టీలకు విజయం అందించిన పీకే, ఈ ఎన్నికల్లో ఒక్క సీటు గెలవకపోగా, కనీసం ఆధిక్యం కూడా కనబరచలేకపోయారు. అనేక పార్టీలకు విజయం అందించిన ప్రశాంత్ కిషోర్ సొంత రాజకీయ ప్రస్థానం నిరాశపరిచింది. జన సూరజ్ పార్టీకి కనీసం ఒక్క ఆధిక్యం కూడా లేకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.అందరికీ శకునం చెప్పే బల్లి కుడితిలో పడి చచ్చింది అనే సామెత మాదిరి తయారైంది జన సూరజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ పరిస్థితి. గత రెండు దశాబ్దాలుగా అనేక పార్టీలకు ఎలక్షన్ స్ట్రాటజిస్టుగా పని చేసి, పార్టీల భారీ మెజారిటీతో అధికారంలోకి వచ్చేలా ప్రణాళికలు రచించారు ప్రశాంత్ కిషోర్. ఇక తాను స్వయంగా రాజకీయాల్లోకి దిగి జన సూరజ్ పార్టీ స్థాపించి, సొంత రాష్ట్రం బీహార్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీకి దిగారు. అయితే అనూహ్యంగా ఈ ఎన్నికల్లో ఒక్క స్థానంలో కూడా గెలవకపోగా కనీసం ఆధిక్యాన్ని కూడా కనబరచలేకపోతోంది. మొత్తం 243 స్థానాల్లో ప్రశాంత్ కిషోర్ సహా.. ఏ ఒక్క చోట కూడా జన సూరజ్ పార్టీ ఓట్లు సాధించలేకపోయింది. అందరికీ స్ట్రాటజీలు ప్లే చేసే పీకే తన విషయం వచ్చేసరికి చతికిలా పడిపోయాడు పాపం అంటున్నారు రాజకీయ విమర్శకులు.బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత్ కిషోర్ కు రాజకీయ విపత్తుగా మారాయి. ఆయన పార్టీ జన్ సూరజ్ పార్టీ ఒకప్పుడు గేమ్-ఛేంజర్ గా, త్రిముఖ పోటీలో పోటీదారుగా ప్రశంసలు అందుకుంది. కానీ ఈ ఎన్నికల్లో ఆ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. బీహార్ లోని 243 స్థానాల్లో పికె పార్టీ ఏ ఒక్కదానిలోనూ ఆధిక్యంలో లేదు. ఆయన అభ్యర్థులందరూ పేలవమైన స్థితిలో ఉన్నారు. బీహార్ రాజధాని పాట్నాలోని కుమ్రార్ నియోజకవర్గం విజయం కోసం అత్యంత గట్టిగా ఎదురుచూస్తున్న అభ్యర్థి, కానీ అక్కడ కూడా పీకే పార్టీ మూడవ స్థానంలో వెనుకబడి ఉంది. టీవీ ఛానెళ్లకు ఇచ్చిన ఇంటర్వ్యూలలో, అనేక బహిరంగ సభలలో, ప్రశాంత్ కిషోర్.. "ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడదని రాతపూర్వకంగా రాసుకోండి. నవంబర్ తర్వాత నితీష్ కుమార్ బీహార్ ముఖ్యమంత్రిగా పదవి నుంచి తప్పుకుంటారు. కొత్త ముఖ్యమంత్రి నియమితులవుతారు" అని ఆయన అన్నారు. తన అంచనాలు విఫలమైతే తాను రాజకీయాల నుండి తప్పుకుంటానని ఖఐ రెండుసార్లు అన్నారు. జన్ సూరజ్ గెలిచినా, జేడీయూ గురించి తన అంచనాలు నిజం కాకపోయినా, తాను రాజకీయాల నుండి తప్పుకుంటానని కూడా ఆయన స్పష్టం చేశారు. అయితే ప్రస్తుతం తిరిగి అధికారంలోకి రావడమే కాకుండా, గతసారి కంటే మెరుగ్గా తీరు కనబరుస్తున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే 200 సీట్ల మార్క్ దాటేసింది. ఒక్క జెడియు 80 సీట్లు గెలుచుకుంటుందని ట్రెండ్స్ సూచిస్తున్నాయి. ప్రశాంత్ కిషోర్ తన ఖాతాను కూడా తెరవలేదు.జన్ సూరజ్ పార్టీ ఏర్పాటు చేయడానికి ముందు ప్రశాంత్ కిషోర్ మే 5, 2022 నుండి అక్టోబర్ 2, 2024 వరకు 6,000 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. ఆయన 5,000 గ్రామాలకు చేరుకుని 5,000 సమావేశాలు నిర్వహించారు. బీహార్ అంతటా తిరుగుతూ గ్రామగ్రామాన విస్తృతంగా ప్రచారం చేశారు. ఆయన మే 2022 నుండి 1,280 రోజుల పాటు బీహార్ మొత్తాన్ని గాలించినా ఫలితాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ప్రశాంత్ కిషోర్ తన ఎన్నికల ప్రచారాన్ని రోడ్డు మార్గంలోనే నిర్వహించారు. అక్టోబర్ 21 నుండి ప్రతిరోజూ సగటున 200 కి.మీ. ప్రయాణించానని పీకే చెప్పారు.

## ఈ దేశ పౌరుడిగా జీవించేందుకు ఓటు హక్కు చాలా అవసరం



ఎస్ఐఆర్ అంశంలో ఓటర్ల జాబితాకు సంబంధించి ప్రజలలో గందరగోళం నెలకొందని టీవీకే అధినేత, ప్రముఖ నటుడు విజయ్ అన్నారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఒక వీడియోను విడుదల చేశారు. ప్రజలు, ముఖ్యంగా జెన్-జెడ్ ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఎస్ఐఆర్ తర్వాత నవీకరించబడిన ఓటరు జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేదో చూసుకోవాలని కోరారు. భారత రాజ్యాంగం ఇచ్చిన అతి ముఖ్యమైన హక్కులలో ఓటు హక్కు ఒకటని విజయ్ పేర్కొన్నారు. ఈ దేశ పౌరుడిగా జీవించేందుకు ఓటు హక్కు చాలా అవసరమని అన్నారు. ఓటు హక్కు లేకపోతే మన ప్రజాస్వామ్యం అసంపూర్ణమే అని ఆయన అభిప్రాయపడ్డారు. ఎస్ఐఆర్ నేపథ్యంలో చాలామంది తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ ప్రచురించే ఓటరు జాబితాలో మన పేర్లు కనిపిస్తేనే ఓటు వేయగలమని గుర్తుంచుకోవాలని సూచించారు. తమిళనాడులో 6.36 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, కానీ ఎస్ఐఆర్ ప్రక్రియను నెలలోపు ఎలా పూర్తి చేయగలుగుతారని ఆయన ప్రశ్నించారు. ఇప్పటి వరకు తమ పార్టీకి చెందిన చాలామందికి ఫారమ్‌లు అందలేదని అన్నారు. అందుకే ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. భౌతిక ఫారమ్ అందుకోలేని వారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అప్పుడే ఓటరు జాబితాలో మన పేరు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. యువత ఓట్లను తొలగించడానికి ప్రయత్నాలు జరగవచ్చని ఆయన హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో జెన్ జెడ్ ఓటర్లు నిర్ణయాత్మక పాత్రను పోషిస్తారని, అందుకే వారికి జాబితాలో చోటు లేకుండా ప్రయత్నాలు చేయవచ్చని అన్నారు. ఓటు అనేది అత్యంత శక్తిమంతమైన ప్రజాస్వామ్య సాధనమని గుర్తుంచుకోవాలని ఆయన ఉద్బోధించారు. మన ఓటు మన ప్రజాస్వామ్య ఆయుధమని పేర్కొన్నారు. "జెన్ జెడ్ ఒక శక్తి. వారు అప్రమత్తంగా ఉండాలి. అంతా మంచి జరుగుతుంది. విజయం ఖాయం" అని విజయ్ తన వీడియోను ముగించారు.

## ఆర్జేడీకే ఎక్కువ ఓట్లు.. బీజేపీ, జేడీ(యూ)కి దక్కిన సీట్లు



**పాట్నా:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మహాఘటబంధన్ కూటమికి నేతృత్వం వహించిన రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ)కే ఎక్కువ ఓట్లు పోల్ అయ్యాయి. అయితే ఎన్డీయే కూటమికి చెందిన బీజేపీ, జేడీ(యూ)కు అత్యధిక సీట్లు దక్కాయి. మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకుగాను ఎన్డీఏ కూటమి 202 స్థానాలు గెలుచుకున్నది. చెరో 101 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 89 సీట్లు, నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీ(యూ) 85 సీట్లు గెలుచుకున్నాయి. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) 19 సీట్లు, కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీ నేతృత్వంలోని హిందుస్తానీ అవామ్ మోర్చా (హెచ్ఏఎం) 5 సీట్లు, రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహా నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ మోర్చా 4 సీట్లలో విజయం సాధించాయి.

కాగా, మహాఘటబంధన్ కూటమికి నేతృత్వం వహించిన ఆర్జేడీ 144 స్థానాల్లో పోటీ చేసింది. అయితే 25 సీట్లలో మాత్రమే విజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీ 61 సీట్లలో పోటీ చేయగా కేవలం 6 స్థానాల్లో గెలుపొందింది. సీపీఐ(ఎంఎల్) రెండు సీట్లు, సీపీఐ(ఎం) ఒక సీటు దక్కించుకోగా సీపీఐ ఏదీ గెలుచుకోలేదు. దీంతో మహాఘటబంధన్ కూటమి 35 సీట్లకే పరిమితమైంది. మరోవైపు ఓటు శాతాన్ని పరిశీలిస్తే బీహార్ ప్రజలు ఆర్జేడీకే ఎక్కువ ఓట్లు వేశారు. ఆ పార్టీ 23 శాతం ఓట్లు సాధించింది. అయితే గత ఎన్నికల్లో 23.11 శాతం ఉండగా ఈసారి స్వల్పంగా తగ్గింది. 144 స్థానాల్లో పోటీ చేసిన ఆర్జేడీకి మొత్తం 1,15,46,055 ఓట్లు పోలయ్యాయి. అయితే కేవలం 25 సీట్లలోనే ఆ పార్టీ విజయం సాధించింది. సుమారు 42 సీట్లు స్వల్ప ఓట్ల తేడాతో కోల్పోయింది. కాగా, బీజేపీ ఓట్ల శాతం ఈసారి మరింత పెరిగింది. 2020 ఎన్నికల్లో 19.46 శాతం ఉండగా ఈసారి 20.07 శాతానికి పెరిగింది. గత ఎన్నికల్లో 110 నియోజకవర్గాల్లో పోటీ చేసిన బీజేపీ ఈ ఎన్నికల్లో 101 సీట్లకే పరిమితమైంది. అయినప్పటికీ 1,00,81,143 మంది ఓటర్లు బీజేపీకి ఓటు వేశారు. జేడీ(యూ)కు 19.25 శాతం ఓట్లు పోలయ్యాయి.

## నౌగామ్‌లో పేలుడు ఉగ్రకుట్ర కాదు.. ప్రమాదమే



జమ్ము కశ్మీర్‌లోని నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో సంభవించిన భారీ పేలుడులో 9 మంది మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ పేలుడు వెనుక ఉగ్రవాద కుట్ర ఉందన్న ప్రచారంపై రాష్ట్ర డీజీపీ నళిన్ ప్రభాత్ స్పందించారు. ఉగ్రవాద కుట్ర ప్రచారాన్ని ఆయన తోసిపుచ్చారు. ఇది ప్రమాదవశాత్తు జరిగిందని ఆయన వెల్లడించారు. హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఉగ్ర మాడ్యూల్‌ను ఛేదించిన అధికారులు, అక్కడి నుంచి పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. వాటి నుంచి నమూనాలు (శాంపిల్స్) సేకరిస్తుండగా భారీ విస్ఫోటనం జరిగింది. ఇది ప్రమాదవశాత్తు జరిగిందని భావించినప్పటికీ, జైషేకు అనుబంధ సంస్థ అయిన పీపుల్స్ యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ ఈ దాడి తమ పనేనని ప్రకటించింది. అయితే డీజీపీ దీనిని ఖండించారు. ఇది ప్రమాదవశాత్తు జరిగిన ఘటన అని స్పష్టం చేశారు. డీజీపీ మీడియాతో మాట్లాడుతూ, ఫరీదాబాద్ నుంచి స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాలను ఫోరెన్సిక్ పరీక్షకు పంపించేందుకు సిద్ధం చేశామన్నారు. ఫోరెన్సిక్ సిబ్బంది అత్యంత జాగ్రత్తగా ఉన్నప్పటికీ, దురదృష్టవశాత్తు పేలుడు సంభవించిందని తెలిపారు. మృతి చెందిన తొమ్మిది మందిలో ముగ్గురు ఫోరెన్సిక్ సిబ్బంది, రాష్ట్ర వైద్య సంస్థకు చెందిన ఒకరు, ఇద్దరు క్రైమ్ ఫొటోగ్రాఫర్లు, ఇద్దరు రెవెన్యూ అధికారులు, ఒక టైలర్ ఉన్నారని ఆయన పేర్కొన్నారు. 32 మంది గాయపడగా, వారికి చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు. పేలుడు ధాటికి పోలీస్ స్టేషన్ పూర్తిగా దెబ్బతిన్నదని, సమీపంలోని భవనాలు కూడా ప్రభావితమయ్యాయని ఆయన తెలిపారు. నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన పేలుడుపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ స్పందించింది. ఈ దుర్ఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారని, 27 మంది పోలీసులు, ఇద్దరు రెవెన్యూ అధికారులు, ముగ్గురు పౌరులు గాయపడ్డారని పేర్కొంది. నౌగామ్ పేలుడుపై మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ (జమ్ము కశ్మీర్ డివిజన్) ప్రశాంత్ లోఖండే మాట్లాడుతూ, పేలుడు కారణంగా పోలీస్ స్టేషన్ భవనంతో పాటు చుట్టుపక్కల ఉన్న కొన్ని నిర్మాణాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు.

# ప్రాణాలు తీస్తున్న ఓవర్ స్పీడ్

'అమ్మా ఫ్రెండ్‌తో బయటికి వెళ్తున్నా' అని పలికిన కుమారుడు తిరిగి ఇంటికి రాకపోతే ఆ తల్లి ఏవిధంగా తల్లడిల్లిపోతుందో దాన్ని మాటల్లో వర్ణించలేము. సరదాల పేరుతో స్నేహితులతో ఖరీదైన బైక్‌లపై తిరుగుతూ రోడ్లపై మితిమీరిన వేగంతో వాహనాన్ని నడుపుతూ నేటి యువత ప్రాణలపైకి తెచ్చుకుంటున్నారు. దేశానికి ఊపిరిగా నిలవాల్సిన యువత నేడు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో యువత ఎక్కువగా మృత్యుఒడిని చేరుతున్నారు. కన్నవారికి జీవితాంతం శోకాన్ని మిగులుస్తున్నారు. అమ్మానాన్నలపై ఒత్తిడి తెచ్చి ఎక్కువ సీసీ బైక్లు కొనుగోలు చేస్తున్న యువత వేగంగా వెళ్లి మృత్యు ఒడి చేరుతున్నారు.

**తల్లిదండ్రులూ జాగ్రత్త**

కొందరు తల్లిదండ్రులు మైనర్?లకు కూడా అత్యాధునిక బైక్?లు కొనిస్తున్నారు. లైసెన్స్ లేకున్నా వేగంగా వెళ్తూ వారు ప్రమాదాల బారిన పడటంతో పాటు ఇతరులను ప్రమాదంలోకి నెడుతున్నారు. బాలలకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహించిన వారిపైనా కేసులు నమోదవుతాయి. ట్రాఫిక్ నిబంధన ఉల్లంఘిస్తే కోర్టులో రూ.500 - రూ.25 వేల వరకు జరిమానా విధిస్తారు. మైనర్లకు వాహనం ఇచ్చిన వారూ జైలుకెళ్తారు. సరైన వయసులో వాహనం నడపడం, నిబంధనలు పాటించడం ఎందుకు అవసరమో తల్లిదండ్రులు పిల్లలకు అవగాహన కల్పించాలి.

**కొన్ని సంఘటనలు :**

చెట్టును ఢీకొట్టడంతో : ఈ నెల 9న సిరిసిల్ల జిల్లా అగ్రహారం సమీపంలో వేగంగా వెళ్తున్న బైక్? చెట్టును ఢీకొట్టడంతో 18 ఏళ్ల వయసున్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. గత నెలలో హనుమకొండ, నుస్తులాపూర్ వద్ద బైక్ ప్రమాదంలోనూ ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు.

ఎంతో ఇష్టంతో కొనిచ్చి : గత నెలలో గుజరాత్?లో జరిగిన ఓ ప్రమాద ఘటన అందరినీ కంటతడి పెట్టించింది. కంటికి రెప్పలా పెంచుకున్న కొడుకు రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో ఆ తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. ఎంతో ఇష్టంతో కొనిచ్చిన బైక్?ను కొడుకుతో పాటు సమాధి చేశారు. తల్లిదండ్రుల కళ్లముందే పిల్లలు చనిపోతే తట్టుకోవడం ఎంత కష్టమో వారిని చూస్తే అర్థమవుతోంది.

**అధిక సీసీ బైక్‌లతో ముప్పు ఇలా!**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని రహదారులపై బైక్?లు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో వెళ్లడానికి అనువుగా ఉన్నాయి. జిల్లాలో 150 నుంచి 400 సీసీ బైక్లు ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు.

అధిక సీసీ బైక్‌లు క్షణాల్లో వేగాన్ని అందుకోవడంతో నియంత్రణ కష్టమవుతుంది.

125 సీసీ వాహనం 90–100 లోపు, 400 సీసీది 160–180 గరిష్ఠ వేగముంటుంది.

ప్రమాదకర మలుపులు, గుంతలు ఉన్న ప్రాంతాల్లో వేగంగా వెళుతున్న వాహనదారులు హఠాత్తుగా వేగాన్ని నియంత్రించలేక ప్రాణాల మీదికి తెస్తోంది.

**నెలకు నలుగురికి పైగా :**

ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 1,428 రోడ్డు ప్రమాదాలవగా అందులో బైక్?లవే 40 శాతంగా నమోదయ్యాయి.

ఇప్పటి వరకు 456 మంది మరణించారు. సగటున రోజుకు నలుగురికి పైగా మృతి చెందారు.

చనిపోయిన వారిలో 40 ఏళ్ల లోపు యువతనే దాదాపుగా 180 మంది వరకు ఉంటారు.

రక్తగాయాలైన వారు 1,526 మంది ఉండగా వీరిలోనూ బైక్? ప్రమాదాల వారే అధికం.

# హైవేలపై ప్రమాదాలకు చెక్..

-మొదటిపేజీ తరువాయి

బారినపడకుండా ప్రతి కూడలిలో అండర్‌పాస్ బ్రిడ్జిని నిర్మిస్తుంది. ఆరు వరుసల హైవే విస్తరణకు సంబంధించిన డీపీఆర్‌ను(సమగ్ర ప్రాజెక్టు నివేదిక) సిద్ధం చేసిన ఐకాన్స్ అనే సంస్థ ఇప్పటికే ఎన్‌హెచ్‌ఏఐ సంస్థకు అందజేసింది. ఆ డీపీఆర్ ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం నుంచి ఏపీలోని విజయవాడలో కనకదుర్గమ్మ ఫ్లైఓవర్ వరకు 231.32 కిలోమీటర్లు 6 వరుసల హైవేను నిర్మించనున్నారు. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 60 ప్రాంతాల్లో అండర్‌పాస్ వంతెనలు రానున్నాయి.

**35 చోట్ల ఎల్‌వీయూపీలు**

తెలంగాణ రాష్ట్రంలోని దండుమల్కాపురం ఆందోల్ మైసమ్మ దేవాలయం నుంచి టెక్స్‌టైల్ పార్కు వరకు, దండుమల్కాపురం ఐవోసీఎల్ టెర్మినల్ వద్ద, ఏపీలో ఇబ్రహీంపట్నం, విజయవాడ వద్ద ఫ్లైఓవర్లను నిర్మించనున్నారు. మరో 17 ప్రాంతాల్లో వెహిక్యులర్ అండర్ పాసెస్ (వీయూపీ), 35 చోట్ల లైట్ వెహిక్యులర్ అండర్ పాసెస్ (ఎల్‌వీయూపీ), 8 చోట్ల స్మాల్ వెహిక్యులర్ అండర్ పాసెస్ (ఎస్‌వీయూపీ), 10 చోట్ల పాదచారుల బ్రిడ్జిలను ఏర్పాటు చేస్తారు. వీటిలో ఇప్పటికే కొన్ని బ్లాక్‌స్పాట్ ప్రాంతాల్లో వంతెనల పనులు నడుస్తున్నాయి.

**ప్రధాన అండర్‌పాస్ వంతెనలు ఎక్కడెక్కడంటే :**

**ఎస్‌వీయూపీ వంతెనలు**

**తెలంగాణ** : కైతాపురం, అంకిరెడ్డిగూడెం స్టేజీ(దివీస్), చౌటుప్పల్, సూర్యాపేట(అంజనాపురి కాలనీ), సూర్యాపేట (ఎఫ్‌సీఐ గోడౌన్), దురాజ్‌పల్లి. ఆంధ్ర ప్రదేశ్‌లో : నవాబుపేట(ఎగ్జిట్).

**ఎల్‌వీయూపీలు :**

**తెలంగాణలో** : రెడ్డిబావి, వెలిమినేడు(పిట్టంపల్లి రోడ్డు), పామనగుండ్ల, వట్టిమర్తి, కట్టంగూరు (నల్గొండ రోడ్డు), కొర్లపహాడ్, కేతేపల్లి, చీకటిగూడెం, సూర్యాపేట(ఖమ్మం జంక్షన్), మాధవరం, కాసీంపేట, వల్లభాపురం, తాడ్వాయి, మునగాల, ముకుందాపురం, ఆకుపాముల, శ్రీరంగాపురం జంక్షన్, చిమిర్యాల జంక్షన్.

**ఆంధ్రప్రదేశ్‌లో** : బలుసుపాడు రోడ్డు, గౌరవరం–లింగాలగూడెం రోడ్డు, మునగచర్ల, అంబారుపేట బైపాస్ రోడ్డు.

**ఎస్‌వీయూపీలు :**

ఏపీలో: అంబారుపేట బైపాస్‌రోడ్డు, కంచికచర్ల బీజేటీ కాలేజీ, పిరికలపాడు ఎంఐసీ కళాశాల, ఇబ్రహీంపట్నం డాన్‌బాస్కో స్కూల్, అమృతసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్.

పీయూపీలు : పంతంగి, పెద్దకాపర్తి–చిట్యాల మధ్యలో, ఏపీలో ఇబ్రహీంపట్నం, విజయవాడ ప్రాంతాల్లో పీయూపీలు నిర్మాణం చేయనున్నారు.

**వంతెన విస్తరణలు ఇక్కడ :** ప్రస్తుతం ఉన్న ఎల్లంబావి (కొయ్యలగూడెం), గుండ్రాంపల్లి, ముత్యాలమ్మగూడెం, తిరుమలగిరి, ఆంధ్రప్రదేశ్?లో అనుమంచిపల్లి, షేర్‌మహ్మద్‌పేట, జగయ్యపేట తిరుమలగిరి వంతెనలను ఎల్‌వీయూపీలుగా విస్తరించనున్నారు.

**లాభాలు :** ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ రద్దీకి అడ్డుకట్ట, వేగంగా గమ్యాన్ని చేరుకోవచ్చు.

# కారు గ్యారేజీకేనా...

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్ శ్రేణులను మరింత కుంగ దీశాయి. సిట్టింగ్ స్థానాలను రెండింటిని గత రెండేళ్లలో కోల్పోవడం కూడా క్యాడర్ ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీసింది. ఈ ఓటములకు కారణం అభ్యర్థులు కాదు.. కేవలం పార్టీ నాయకత్వమేనని స్పష్టంగా చెప్పాలి. కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా గెలిచిన మాజీ ఎమ్మెల్యే సాయన్న కుమార్తె లాస్య నందిత దురదృష్టవశాత్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఎమ్మెల్యేగా గెలిచిన నెలలు తిరగక ముందే ఆమె మరణించడంతో సాయన్న మరో కుమార్తె నివేదితను పోటీకి దింపారు. కానీ నాడు ఆ ఎన్నికల్లో బీజేపీ రెండో స్థానంలో గెలవగా, మూడో స్థానానికి బీఆర్ఎస్ పరిమితమయింది. ఇప్పుడు కూడా అన్ని పార్టీల కంటే జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభ్యర్థిని బీఆర్ఎస్ ప్రకటించింది. తమ పార్టీకి చెందిన మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీతను అభ్యర్థిగా ప్రకటించారు. అయినా రెండుసార్లు బీఆర్ఎస్ గెలుపు సాధించలేదు. అంటే ఇక్కడ అభ్యర్థుల కంటే నాయకత్వాన్ని మాత్రమే ప్రజలు చూశారని చెప్పాల్సి ఉంటుంది. గత రెండేళ్లుగా పార్టీ అధినేత కేసీఆర్ ప్రజా సమస్యలపై పెద్దగా బయటకు రావడం లేదు. అప్పుడప్పుడు బయటకు వచ్చి వెళ్లడం తప్ప ఆయన ఎక్కువగా ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారు. ఆరోగ్యం పరిస్థితులు కూడా ఆయనను బయటకు రానివ్వడం లేదు. దీంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నీ తన భుజాల మీద వేసుకుని చేశారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రచారంలో ముమ్మరంగా పాల్గొన్నారు. అయితే ప్రచారంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం తప్ప మరొకటి లేకుండాఉంది... పోల్ మేనేజ్ మెంట్ లో బీఆర్ఎస్ పార్టీ ఘోరంగా విఫలమయింది. కారుకు, బుల్ డోజర్ కు మధ్య పోటీ అంటూ పదే పదే ప్రచారం చేసినా ఆక్రమణల విషయంలో ప్రజలు బుల్ డోజర్ వైపు మొగ్గు చూపారనుకోవాలి. డబ్బులు తక్కువ ఖర్చు పెట్టలేదనుకోవడం పొరపాటే. కాంగ్రెస్ తో పోటీ పడిందనే చెప్పాలి. అదే సమయంలో కాంగ్రెస్ అభ్యర్థి రౌడీషీటర్ అని ప్రచారం ఒక పక్క చేస్తూ మరికొందరి రౌడీషీటర్లకు పార్టీ కండువాలు కప్పడం కూడా బీఆర్ఎస్ చేసిన తప్పిదాల్లో ఒకటి. ఇక సీమాంధ్ర ఓటర్లను ఆకట్టుకోవడంలో కూడా కేటీఆర్ విఫలమయ్యారు. టీడీపీ తటస్థంగా ఉండటం కూడా కాంగ్రెస్ కు లాభించింది. బీఆర్ఎస్ కు నష్టం చేకూర్చింది. ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్ల కాలంలో కేసీఆర్ వ్యవహరించిన తీరును, ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహార శైలిని




ప్రజలు బేరీజు వేసుకున్నట్లే ఉంది. నాడు కేసీఆర్ జనాలకు దగ్గరగా వచ్చే వారు కాదు. ఏ కార్యక్రమానికి హాజరయ్యే వారు కాదు. కానీ మొన్న తెలంగాణ కవి అందెశ్రీ మరణించినసమయంలో రేవంత్ రెడ్డి వ్యవహరించిన తీరు కూడా అందరినీ కట్టిపడేసింది. ఇలా అనేక కారణాలు కారు కు హ్యాండ్ బ్రేక్ వేసినట్లయింది. మొత్తం మీద కేటీఆర్ చెప్పినట్లుగా తమను ప్రత్యామ్నాయంగా ప్రజలు చూస్తున్నారని చెప్పేకంటే ఎలా బలోపేతం కావాలో అవసరమైన చర్యలతో జనం ముందుకు వెళ్లాలి. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాలే తమను గెలిపిస్తాయని భావిస్తే మాత్రం జరిగే ఏ ఎన్నికల్లోనైనా కారు పార్టీకి భంగపాటు తప్పదన్నవిషయాన్ని గుర్తుంచుకోవాలి. వచ్చేస్థానిక సంస్థలఎన్నికల్లోనైనా, జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లోనైనా బీఆర్ఎస్ నాయకత్వం తమ పంథాను మార్చుకోకుండా వ్యవహరిస్తే మరోసారి ఓటమిని రుచిచూడక తప్పదని గుర్తుంచుకుంటే మంచిది.

పోరాటం కొనసాగుతుంది

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ ఎన్నికలు తమకు కొత్త ఉత్సాహాన్నితెచ్చాయన్నారు. ఈ ఎన్నికలు రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీకి తామే ప్రధాన ప్రత్యర్థి అని తేల్చిచెప్పినట్లయిందని కేటీఆర్ అన్నారు. తాము గత శాసనసభ ఎన్నికల్లో ఓటమి పాలయినప్పటికీ ప్రజా సమస్యలపై స్పందించామని కేటీఆర్ తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ మాత్రమేనని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు చెప్పినట్లయిందని కేటీఆర్ అన్నారు. గెలుపు, ఓటములు పక్కన పెడితే ప్రజాస్వామ్యంపై చర్చ జరగాలని అన్నారు. ఈ ఎన్నిక ఎలా జరిగిందన్నది ప్రజల్లో కూడా చర్చ జరగాలన్నారు. ఎన్నికలకు ముందే తాము అనేక విషయాలు బయటకు తెచ్చినా ఎన్నికలకమిషన్ పట్టించుకోలేదన్నారు. ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని,దొంగ ఓట్లు పోలయ్యాయని చెబుతున్నాఎవరూ తమ మొరను వినలేదన్నారు. ఈ ఓటమితో తాము నిరాశ చెందడం లేదని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ వెళతామని కేటీఆర్ చెప్పారు.

## ఆ రంగాలపై తెలంగాణ సర్కార్ ఫోకస్..

గచ్చిబౌలి ఐఎస్బీ లో సమ్మిట్‌ను కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్, ఐఎస్‌బీ, ముంజాల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ కలిసి నిర్వహించిన 'ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌కు తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలలో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న వేగవంతమైన మార్పులను తెలంగాణ తనకు అనుకూలంగా మార్చుకునే దిశగా పనిచేస్తుందన్నారు. ప్రపంచంలో గ్లోబల్ సప్లై చెయిన్ ఒత్తిడికి గురవుతున్న సందర్భంలో నమ్మకమైన తయారీ కేంద్రాల కోసం ప్రపంచం భారత్ వైపు చూస్తోందని, ఇది తెలంగాణకు పెద్ద అవకాశమని అన్నారు. గతేడాది దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.5 లక్షల కోట్లను దాటడం, రక్షణ ఎగుమతులు 12 శాతం వృద్ధి నమోదు చేయడం దేశ శక్తిని సూచిస్తోందని వివరించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంలో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగం కీలక భాగం కానుందని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 25కి పైగా అంతర్జాతీయ, జాతీయ ఏరోస్పేస్ డిఫెన్స్ కంపెనీలు, 1,500కి పైగా ఎంఎస్‌ఎంఈలు తెలంగాణ బ్రాండ్‌ను ప్రపంచానికి తీసుకెళ్తున్నాయని తెలిపారు.

రాష్ట్ర ఏరోస్పేస్ ఎగుమతుల విలువ 2023%–%24లో రూ.15,900 కోట్లుగా ఉండగా, 2024%–%25లో తొలి తొమ్మిది నెలల్లోనే రూ.30,742 కోట్లకు పెరగడం ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల విజయాన్ని చూపిస్తోందని మంత్రి చెప్పారు. ఆదిభట్లలో టాటా, సాఫ్రాన్ రూ.425 కోట్ల విలువైన యంత్రాంగం ఇటీవల ప్రారంభమైందని, త్వరలోనే జేఎస్‌డబ్ల్యూ డిఫెన్స్ రూ.800 కోట్లతో యూఏవీ తయారీ కేంద్రం, ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ రూ.500 కోట్లతో డిఫెన్స్ ఫెసిలిటీ కూడా ప్రారంభంకానున్నాయని వెల్లడించారు. ఇంకా పలువురు దిగ్గజ సంస్థలు తెలంగాణలో పెట్టుబడులపై ఆసక్తి చూపుతున్నాయని మంత్రి తెలిపారు.

## ముహూర్తం ఖరారు?

-మొదటిపేజీ తరువాయి

గతంలో ప్రవేశపెట్టిన 42 శాతం బీసీ రిజర్వేషన్లకు చట్టపరమైన (లీగల్) సమస్యలు, అడ్డంకులు ఎదురవుతున్న నేపథ్యంలో.. అధికారులు మరో నివేదికను సిద్ధం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం.. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ), బీసీలకు కలిపి మొత్తం రిజర్వేషన్లు ఎట్టి పరిస్థితుల్లోనూ 50 శాతం మించకూడదు. ఈ న్యాయపరమైన పరిమితిని దృష్టిలో ఉంచుకుని.. మొత్తం 50 శాతం పరిమితిలోనే బీసీలకు రిజర్వేషన్లు కేటాయించేలా అధికారులు మార్గాలను అన్వేషించారు. దీనికి సంబంధించి ఒక సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.

బీసీ రిజర్వేషన్లను 50 శాతం పరిమితికి లోబడి కేటాయించడం వల్ల, కొన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో.. ముఖ్యమంత్రి మంత్రులకు కీలక సూచనలు ఇచ్చినట్లు సమాచారం. బీసీల నాయకులతో, ప్రజాప్రతినిధులతో మాట్లాడి.. న్యాయపరమైన చిక్కుల కారణంగానే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని, ఇది కేవలం తాత్కాలికమేనని వివరించాలని ఆయన సూచించినట్లు తెలుస్తోంది. బీసీ సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని, భవిష్యత్తులో వారికి మరింత న్యాయం చేసే ప్రణాళికలను వివరించడం ద్వారా ఎన్నికలకు వెళ్లాలని కాంగ్రెస్ వ్యూహం రచిస్తోంది.

**ప్రస్తుత పరిణామాలు గమనిస్తే..**

స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెలాఖరులోగా లేదా తదుపరి నెల మొదటి వారంలోగా వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ ఎన్నికలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి కొత్త స్థానిక నాయకత్వాన్ని అందించి, పార్టీ బేస్ ను మరింత బలోపేతం చేస్తాయని ప్రభుత్వం ఆశిస్తోంది. అలాగే.. ఎన్నికల తర్వాత కూడా తమ ఆరు గ్యారంటీల అమలుకు స్థానిక సంస్థల ద్వారా మరింత వేగం పుంజుకోవచ్చని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ స్థానిక ఎన్నికలు తెలంగాణ రాజకీయాలపై, ముఖ్యంగా గ్రామీణ ఓటర్లపై కాంగ్రెస్ పట్టును స్పష్టంగా తెలియజేస్తాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయం తర్వాత కాంగ్రెస్ కు ఆత్మవిశ్వాసం పెరిగిపోయింది.. ఈ ఊపులోనే స్థానిక సంస్థలకు వెళ్తే బాగుంటుంది అనేది ప్రభుత్వం భావిస్తోంది.

## నవీన్ యాదవ్‌కు రాహుల్ అభినందనలు

-మొదటిపేజీ తరువాయి

ప్రధానంగా జూబ్లీహిల్స్ గెలుపు, రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతంపై నేతలు చర్చించినట్లు సమాచారం. దీంతో పాటు త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కూడా చర్చించినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ విజయంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించారు. అభ్యర్థి ఎంపిక నుంచి ప్రచారం వరకు దగ్గరుండి పర్యవేక్షించారు. డివిజన్ల వారీగా మంత్రులకు బాధ్యతలు అప్పగించి సమన్వయం చేశారు. క్షేత్రస్థాయిలో నేతలు, కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసి శ్రేణుల్లో జోష్ నింపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లేలా సీఎం చర్యలు చేపట్టారు. జూబ్లీహిల్స్ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డిపై పార్టీ అధిష్ఠానం అసంతృప్తితో ఉందంటూ కొన్ని వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే, ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి భేటీ కావడం ఆ ఊహాగానాలకు తెరదించినట్లయింది. ఈ సమావేశం ద్వారా పార్టీలో నాయకత్వంపై పూర్తి విశ్వాసం ఉందని అధిష్ఠానం సంకేతాలు పంపినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## డైలమాలో కమలం

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ నియోజవర్గంలో జరిగిన ఉప ఎన్నికల్లో ఎదురైన ఓటమి భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కు వాస్తవ పరిస్థితిని తెలిసేలా చేసినట్టుంది. జూబ్లీహిల్స్ ఫలితం వెలువడిన తర్వాత కేటీఆర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. సాధారణంగా కేటీఆర్ రేవంత్ రెడ్డి ప్రస్తావన వస్తే చాలా పరుషమైన పదజాలం వాడుతుంటారు. అంతకుముందు అధికారంలో ఉన్నప్పుడు కూడా భారతీయ జనతా పార్టీ నాయకుల మీద ఇదే స్థాయిలో ఆయన ఆగ్రహం వ్యక్తం చేసేవారు. పరుషమైన పదజాలం వాడేవారు. 2023 అసెంబ్లీ, 2024 పార్లమెంటు, కంటోన్మెంట్ ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ కేటీఆర్ తన ధోరణి మార్చుకోలేదు.ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలోనూ కేటీఆర్ అదే స్థాయిలో దూకుడు కొనసాగించారు. తన అభ్యర్థిగా విస్తృతంగా ప్రచారం చేశారు.. ప్రధాన మీడియాకు విస్తృతంగా ఇంటర్వ్యూలు ఇచ్చారు. ఇతర మాధ్యమాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ స్థాయిలో కేటీఆర్ మీడియాను వాడుకున్నప్పటికీ.. ఉపయోగం లేకుండా పోయింది. పైగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ సరికొత్త బెంచ్ మార్క్ సృష్టించారు. మెజారిటీలో సరికొత్త రికార్డులను నెలకొల్పారు.గులాబీ పార్టీ ఓడిపోయిన తర్వాత కేటీఆర్ విలేకరులతో మాట్లాడారు. అయితే ఈసారి వాస్తవంలోకి వచ్చి కేటీఆర్ అసలైన విషయాలను చెప్పారు. 2024 లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో గులాబీ పార్టీకి 0 సీట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ, భారతీయ జనతా పార్టీ చేరి సమానంగా పార్లమెంటు స్థానాలను దక్కించుకున్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం తామేనని కమలం పార్టీ నాయకులు ప్రచారం చేసుకున్నారు. కానీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు వచ్చేసరికి కమలం పార్టీ నాయకులు చెప్పింది మొత్తం అబద్ధమని తేలిపోయింది . అంతేకాదు కమలం స్థానం కూడా మూడో స్థానానికి దిగజారిపోయింది.సరిగా ఏడాదికి మించి సమయం గడిచిన తర్వాత తెలంగాణలో పరిస్థితులు మారిపోయాయి. బిజెపి స్థానంలోకి గులాబీ పార్టీ వచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది కాబట్టి.. ఆస్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంది. కానీ బిజెపి మాత్రం తన రెండవ స్థానాన్ని గులాబీ పార్టీకి త్యాగం చేసింది. ఇదే అర్థం వచ్చేలా కేటీఆర్ మాట్లాడారు. అంతేకాదు కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం తామేనని కేటీఆర్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ద్వారా.. వచ్చిన ఓట్ల ద్వారా తాము సంతృప్తితో ఉన్నామని.. కాంగ్రెస్ పార్టీకి తామే ఆల్టర్నేటివ్ అని తెలంగాణ ప్రజలు గుర్తించారని కేటీఆర్ పేర్కొన్నారు.. కేటీఆర్ ఫుల్ క్లారిటీతో ఉన్నారు. ఇక ఇప్పుడు ఆలోచించుకోవాల్సింది కమలం పార్టీ నాయకులే.

# ఆదివాసి గిరిజన విప్లవీరుడు బీర్స ముండా జయంతి వేడుకలు

**శ్రీ భగవాన్ బీర్స ముండా 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన మణుగూరు ఆదివాసి జేఏసీ నాయకులు**

**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** బిర్స ముండా అతి చిన్న వయసులోని ఆంగ్లేయులపై పిడికిలి బిగించిన ఆయన ధైర్య సాహస పోరాటాలు స్మరించుకుంటూ భారత్ ప్రభుత్వం జన్ జాతియ గౌరవ్ దివస్ నవంబర్ 15 ప్రకటించింది. భారత ఆదివాసి గిరిజన ఉద్యమానికి ప్రాణం పోసిన మహెూన్నత వీరుడు గిరిజనుల స్వాతంత్రం యుద్ధ దిక్సూచి ప్రేమతో ప్రజల హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన మహనీయుడు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి. ఆయన చూపిన ధైర్యం నిస్వార్ధ సేవా మార్గం పోరాటం గిరిజనుల గౌరవం అణగారిన వర్గాల హక్కుల కోసం నిబద్ధత ముందుకు సాగిన పోరాటం నేటికీ మనకు ఆదర్శం. ప్రతి ఒక్కరు బీర్స ముండా పోరాట ఉద్యమాలు ఆదర్శంగా తీసుకొని ఆదివాసి చట్టాలు హక్కుల సంస్కృతి సంప్రదాయాల అభివృద్ధి కోసం పోరాడాల్సిన అవసరం ఉందని మణుగూరు ఆదివాసి జేఏసీ అధ్యక్షులు సోడే రవికుమార్ దొర సమాజానికి తెలియజేశారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (ఐ టి డి ఏ)లో సంబంధిత పెసా చట్టం యొక్క కో-ఆర్డినేటర్ కొమరం అనిల్ కుమార్ మాట్లాడుతూ.. భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి వేడుకల సందర్భంగా దేశ పౌరులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ., ఆదివాసి హక్కుల కొరకు, భారత దేశాన్ని పరిపాలిస్తున్న బ్రిటీష్ వారిపై అతి తక్కువ కాలంలో వీరోచిత పోరాటం చేసి అతి చిన్న వయస్సులోనే ప్రజల చేత "భగవాన్" అనిపించుకుని, అరెస్ట్ కాబడిన తర్వాత జైలులో విషపూరిత ఆహారాన్ని అందించగా తిని అసువులు బాసారు. దేశ స్వాతంత్రం కోసం అసువులు బాసిన ఎందరో ఆదివాసీ యోధుల చరిత్ర గురించి గత ప్రభుత్వాలు పట్టించుకోకపోయినా, నేడు కేంద్ర ప్రభుత్వం ఆదివాసి యోధుల చరిత్రను గుర్తించి ప్రత్యేక కార్యక్రమాలు చేయడం ఎంతో గర్వనీయం అని తెలిపారు. అదే విధముగా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ యొక్క కార్యక్రమాలపై ఆదివాసీల వీరుల పోరాట త్యాగలపై దృష్టి సారించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో మణుగూరు ఆదివాసీ జేఏసీ అధ్యక్షుడు సోడే రవికుమార్ దొర, పూనెం రమేష్, జోగ సురేందర్, కోడి నాగరాజు, పూనెం నాగరాజు, మండారి కృష్ణ, ఉద్యోగ సంఘ నాయకులు సింగం రవిబాబు, ఏటిపి నుంచి కల్లూరు జయ బాబు మరియు తదితరులు పాల్గొన్నారు.





## జనగామ అమ్మ క్యాంటీన్ అన్నదానం అల్పాహార కార్యక్రమాలకు తన వంతు సహాయంగా 5000 రూపాయలను అందించిన మాజీ ఆర్మీ జవాన్ బనక నరేష్ యాదవ్ శ్రీమతి మంజుల యాదవ్

**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ అమ్మ క్యాంటీన్ అన్నదానం అల్పాహార కార్యక్రమాలకు తన వంతు సహాయంగా 5000 రూపాయలను అందించిన జనగామ మండలానికి చెందిన మాజీ ఆర్మీ జవాన్ బనక నరేష్ యాదవ్ శ్రీమతి మంజుల యాదవ్ జనగామ అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహకారం అందించడం జరిగింది ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ఉపాధ్యక్షుడు కొయ్యడ రవి, ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో సందర్భం ఏదైనా కానీ పుట్టినరోజు పెళ్లిరోజు సందర్భంగా అన్నదానం వస్త్ర దానం చేస్తూ మానవత్వాన్ని చాటుకుంటూ ఈరోజు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎక్స్ ఆర్మీ ఆర్మీ జవాన్ బనక నరేష్ శ్రీమతి మంజుల కి అమ్మ ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేశారు ప్రజలు యువత మీ మీ గ్రామాలలో పట్టణాలలో నిరాశ్రయులకు అనాధలకు నిరుపేద కుటుంబాలకు అన్నదానం వస్త్ర దానం విద్యాదానం రక్తదానం కార్యక్రమంలో భాగస్వాములై నవభారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి ఇప్పుడున్న యువతను ప్రజలను దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు



# హైదరాబాద్ రోడ్డు లో గల మూడో వార్డు లో నిర్మిస్తున్న పెద్ద డ్రైనేజీని పూర్తి చేయాలి

**సామాన్యుడి అస్త్రం జనగామ :** అడిషనల్ కలెక్టర్ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ పింకేష్ కుమార్ పెద్ద డ్రైన్ సందర్శన చేయాలి జోగు ప్రకాష్ సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జనగామ పట్టణంలో 3 మూడో వార్డు 4 వార్డు జ్యోతి నగర్ బాలాజీ నగర్ లో సిపిఎం శాఖ సమావేశం జరిగింది ఈ సమావేశానికి శాఖ కార్యదర్శి కొమ్మ గళ్ళ మని అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా జోగు ప్రకాష్ సిపిఎం జనగాం పట్టణ కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ జనగాపట్నంలో హైదరాబాద్ రోడ్డులో పెద్దమూరి నిర్మిస్తున్న సందర్భంగా పనులు నత్తనడకన నడుస్తా ఉన్నాయి కాబట్టి వెంటనే స్పెషల్ ఆఫీసర్ అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ సందర్శన చేసి పనులు పూర్తి చేయించాలని అన్నారు . జనగామ నడిబొడ్డులో ఉన్నటువంటి ఏరియా రెవెన్యూ పరంగా ఇంటి పన్నులు కడుతారు కాని వారికి మాత్రం మున్సిపల్ యంత్రాంగం సౌకర్యాలు అందించడంలో విఫలమైంది అని అన్నారు వరదల సందర్భంగా నీళ్లు అన్ని రోడ్లమీదకు వచ్చి ఇళ్లల్లా చేరుకొని దోమలు ఈగలు తో ఇక్కడ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. తక్షణమే కురుమవాడ బాలాజీ నగర్ జ్యోతి నగర్ ప్రజలకు డ్రైనేజీని పూర్తి చేసి ప్రజలకు న్యాయం చేయాలని వారు అన్నారు లేకపోతే ప్రజలను సమీకరించి మున్సిపల్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం పగిడిపల్లి బాలమణి బొంతుగుల కవిత దూసరి అందాలు జంగా ఉప్పలయ్య ఐలయ్య తదితరులు పాల్గొన్నారు



## మహిళలకు రక్షణ కల్పించడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం విద్యార్థిని ల హక్కులకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

**సామాన్యుడి అస్త్రం జనగామ :** ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు దాసగాని సుమ భారతీయ విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా గర్ల్స్ కన్వెన్షన్ జిల్లా కేంద్రం లోని ఎబివి జూనియర్ కళాశాలలో జిల్లా అధ్యక్షుడు పొదల లవ కుమార్ అధ్యక్షత జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు దాసగాని సుమ పాల్గొని మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని అన్నారు. మహిళల విద్యార్థిని ల పైన హత్యాచారాలు మనాభంగాలు పెరిగిపోయాయని అదేవిదంగా ప్రతి నిమిషానికి మహిళ ల పై జరుగుతూనే ఉన్నాయని వాపోయారు సంక్షేమ హాస్టల్ వసతి గృహలో ఉన్న విద్యార్థిని లకి సానిటరీ నాప్కిన్స్ అందించాలని ప్రభుత్వాలను కోరారు ఎస్ఎఫ్ఐ అండగా ఉంటూనే ఆడపిల్లలను పుట్టనిద్దాం చదవనిద్దాం కాపాడుకుందాం అనే నినాదంతో ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు రాష్ట్ర ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో విద్యార్థినులకు అందజేస్తామన్న స్కూటీల హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు సంక్షేమ హాస్టల్ వసతి గృహల్లో విద్యార్థులకు ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు నిధులు కేటాయించడంలో పూర్తిగా విఫలమైందన్నారు కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చి కాషాయకరణ చేయడం సరికాదన్నారు అనంతరం 13 మందితో కన్వీనింగ్ కమిటీ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బొమ్మిశెట్టి ఆర్య జిల్లా కమిటీ సభ్యుడు గొడుగు రమేష్ మానస నాయకులు స్పందన కావ్య మమత చందన చందన తదితరులు పాల్గొన్నారు




## మణుగూరులో సహాయ కార్మిక శాఖ అధికారి కార్యాలయం కార్మికులకు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు చేపట్టాలి

**తహశీసిల్దార్ అద్దంకి నరేష్ కి వినతి పత్రం అందజేసిన సామాజిక సేవకులు కర్నే బాబురావు**



**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** మణుగూరులో సహాయ కార్మికశాఖ అధికారి కార్యాలయం కార్మికులకు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు చేపట్టాలనీ కోరుతూ శనివారం నాడు మణుగూరు తహశీసిల్దార్ అద్దంకి నరేష్ కి వినతి పత్రం అందజేసినట్లు సామాజిక సేవకుడు కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు మండలంలోని గాంధీ బొమ్మ సెంటర్ దగ్గరలో పాత లైబ్రరీ ఎదురుగా ఉన్నటువంటి సహాయ కార్మిక శాఖ అధికారి కార్యాలయం (అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్) కార్మికులకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యాలయం గ్రామంలో ఎక్కడో మారుమూల ఉండటంతో చిరునామా తెలియక ఏజెన్సీ ప్రాంతంలో పలువురు ఇబ్బంది పడుతున్నారన్నారు. అసంఘటితరంగా కార్మికులు కావచ్చు వాణిజ్య వ్యాపార వర్గాల వద్ద పనిచేసే వర్కర్లు కావచ్చు దినసరి కూలీలు కావచ్చు ప్రభుత్వ పథకాలు తెలుసుకోవాలన్న ఏదైనా సమస్య చెప్పుకోవాలన్నా కార్మిక శాఖ అధికారి కార్యాలయం అందుబాటులో ఉండాలి కానీ కార్యాలయాన్ని వెతుక్కోవడమే ఒక సమస్యగా మారితే ఎలా ఇది కార్మికుల అభిప్రాయం అన్నారు. తహశీసిల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ కార్యాలయాలు మణుగూరు పట్టణం నడిబొడ్డున ప్రజలకు అందుబాటులో ఉండటంతో అందరికీ సౌకర్యంగా ఉందనీ ఈ సహాయ కార్మిక శాఖ అధికారి కార్యాలయం కూడా ఈ ప్రాంతంలోనే అందరికీ అందుబాటులో ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజల తరపున విజ్ఞప్తి చేశారు.

## జమ్మికుంట తనుగులలో విషాదం

**ట్రాలీ బోల్తా 20 మంది కూలీలకు గాయాలు**



**సామాన్యుడి అస్త్రం : జమ్మికుంట** తనుగుల గ్రామం సమీపంలోని పెట్రోల్ బంక్ క్రాస్ వద్ద వ్యవసాయ కూలీలను తీసుకెళ్తున్న ట్రాలీ బోల్తా పడిన ఘటన చోటుచేసుకుంది. వీణవంక మండలం ఎల్బాక గ్రామానికి చెందిన 20 మంది కూలీలు ఈ ప్రమాదంలో గాయపడ్డారు. ప్రత్యక్ష సాక్షుల ప్రకారం, ట్రాలీ అతివేగంగా వెళ్లడం వల్ల నియంత్రణ కోల్పోయి బోల్తా పడినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది కూలీలకు కాళ్లు, చేతులు విరిగినట్లు సమాచారం. గాయపడిన వారిని వెంటనే జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు

## జమ్మికుంటలో బేకరీ దగ్ధం ఎనిమిది లక్షల నష్టం







**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట:** మడిపల్లి రోడ్ ఆటో స్టాండ్ వద్ద ఉన్న చెర్రీ బేకరీలో శుక్రవారం రాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. శుక్రవారం (14-11-2025) రాత్రి 11.30 గంటల సమయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. కొద్దిసేపులోనే మంటలు వేగంగా వ్యాపించి షాపు మొత్తాన్ని కాలి బూడిదగా మార్చేశాయి. వెంటనే సమాచారమందుకున్న ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకున్నారు. ఈ ప్రమాదంలో దాదాపు రూ.8 లక్షల వరకూ నష్టం వాటిల్లిందని బేకరీ యజమాని వాపోయారు. ఘటన తెలిసిన వెంటనే పొనగంటి మల్లయ్య, పొనగంటి సారంగం, ఎలగందుల శ్రీహరి, పిట్టల రమేష్, సజ్జు, శనిగరపు మహేష్, గూట్ల మల్లికార్జున్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు

# పరీక్ష ఫీజు పేరుతో అక్రమ వసూళ్ళు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కన్నా అదనపు బాదుడు సొసైటీ పేరుతో అమౌంట్ లేకుండా రసీదులు

**సామాన్యుడి అస్త్రం జనగామ :** జిల్లా ఇంటర్మీడియట్ అధికారికి ఫిర్యాదు టీజీవిపి జనగామ జిల్లా అధ్యక్షులు గన్ను కార్తీక్ జనగామ జిల్లా లోని పలు ప్రైవేటు విద్యా సంస్థలు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పరీక్ష షెడ్యూల్ తమకు అనుకూలంగా మార్చుకున్నారు. ఇదే ఆదునుగా భావించిన యాజమాన్యాలు పరీక్ష ఫీజు పేర అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన పరీక్ష ఫీజుల కన్నా ఐదింతలు అదనంగా తల్లిదండ్రుల నుండి ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నారు. టీజీవీపీ జనగామ జిల్లా అధ్యక్షులు గన్ను కార్తీక్ మాట్లాడుతూ వార్షిక పరీక్ష ఫీజు పేరుతో ఒక్కో విద్యార్థి నుండి 2500 నుండి 3000 రూపాయలు దాకా వసూలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన పరీక్ష ఫీజు కన్నా ఐదు రెట్లు అధికంగా వసూలు చేస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు. విద్యా సంవత్సరం ఆరంభంలో పలు రకాల ఫీజుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను ఆర్థిక దోపిడీకి గురిచేసిన యాజమాన్యాలు, ఇప్పుడు పరీక్ష ఫీజు పేరుతో వారి ఇష్టానుసారంగా వసూలు చేస్తున్నారు .నగరంలోని పేరు గాంచిన ఓ ప్రైవేటు జూనియర్ కళాశాల ఏకంగా 2500 రూపాయలు పరీక్ష ఫీజు వసూలు చేస్తుంది. అధిక వసూళ్ళపై తల్లిదండ్రులు ప్రశ్నిస్తే మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి మాకు ఏమీ కాదు మేము చెప్పినంత ఇవ్వాలి.లేదంటే పిల్లలను పరీక్షలు రాయనివ్వమంటూ బెదిరింపులకు గురి చేస్తున్నారని అన్నారు.వార్షిక పరీక్షల మెటీరియల్ పేరు చెప్పి ఫీజు కట్టించుకుం టున్నారని చేసేది ఏమి లేక వారు చెప్పిన ఫీజు కడుతున్నట్లు చెపుతున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత విద్యాశాఖ అధికారులకు తెలియదా లేక తెలిసినా తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారా అనీ అన్నారు. ఫీజులకు రసీదులు ఉండవు : దొంగ సొసైటీ పేరుతో రసీదులు ఇస్తూ వాటిపై కట్టినా పరీక్ష ఫీజు అమౌంట్ వెయ్యడం లేదు పరీక్ష ఫీజు కట్టిన ఎలాంటి రసీదులు ఇవ్వడం లేదు. రసీదులు ఇవ్వాలని ఒత్తిడి చేస్తే కాగితం మీద రాసి ఇస్తున్నట్లు తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. విద్యా సంస్థ దోపిడిపై సంబంధిత విద్యాశాఖ అధికారులు తనిఖీలు జరిపి వాటిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ టిజివిపి విద్యార్థి పరిషత్ డిమాండ్ చేస్తుంది.అధిక పరీక్ష ఫీజు వసూలు చేసిన కళశాల అనుమతులు రద్దు చేయాలని టీజీవిపీ జనగామ జిల్లా అధ్యక్షులు గన్ను కార్తీక్ డిమాండ్



చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన పరీక్ష ఫీజు కన్నా ఆధారంగా వసూలు చేయడం ఏమిటని ప్రశ్నించారు.విద్యాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రైవేట్ యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. కనీస సౌకర్యాలు లేకుండా నిర్వహిస్తున్న కళశాలలపై తనిఖీలు జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీజీవిపి జిల్లా కార్యదర్శి తుంగ కౌశిక్, పట్టణ అధ్యక్షులు వేంపటి అజయ్ తదితరులు పాల్గోన్నారు.

# ఒడిస్సా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి పర్యటన ఏర్పాట్లు

**భద్రతా ఏర్పాట్లు ప్రత్యేక దృష్టి సాధించాలి**

**జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా లో నవంబర్ 16వ తేదీన ఒడిస్సా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ జిల్లాలో పర్యటించనున్నారని, ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. బిర్సా ముండా విగ్రహావిష్కరణ మరియు బహిరంగ సభ ప్రాంతాలలో కట్టుదిట్టమైన భద్రతా తదితర ఏర్పాట్లపై శనివారం జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ ఒడిషా నుంచి హెలిపాడ్ లో ఉదయం12 గంటల ప్రాంతంలో లెగిసి పెల్లిలో దిగనున్నారు అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన భోజన సత్కారాల స్వీకరించి మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో చింతలవీధిలో స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా విగ్రహ ప్రారంభోత్సవానికి హాజరు కానున్నారని,విగ్రహావిష్కరణ అనంతరం, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారు. అక్కడ నుంచి మధ్యాహ్నం 3.30 గంటలకి లెగిసిపల్లి వద్ద తిరిగి హెలిపాడ్ లో ఒడిస్సా కు బయల్దేరనున్నారు. ఈ కార్యక్రమం ఎన్జీవో ఆదివాసి కళ్యాణ్ ఆశ్రమం వాళ్ళ ఆధ్వర్యంలో జరుగుతుందని పేర్కొన్నారు. ఈ పర్యటన నేపథ్యంలో పాడేరులోని కొన్ని విద్యా సంస్థలకు శనివారం సెలవు ప్రకటించారు. అధికారులు, సిబ్బంది ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, సభా ప్రాంగణం, వీవీఐపీలు ప్రయాణించే మార్గంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. సీఎం పర్యటన నేపథ్యంలో స్పెషల్ పోలీసు బలగాలను మోహరింపు, పర్యటించే ప్రదేశాలలో 24/7 డ్రోన్స్‌తో నిఘా ఏర్పాట్లు, పాడేరు పట్టణంలోకి వచ్చే అన్ని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చెప్పాట్టాలన్నారు. విద్యుత్తు, త్రాగునీరు, పారిశుధ్యం నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, వైద్య ఆరోగ్యశాఖ అంబులెన్స్ సిద్ధం చేయాలని, అలాగే అగ్నిమాపక వాహనాన్ని సిద్ధం చేయాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా



జనరేటర్లు సిద్ధం చేయాలన్నారు.

# నాన్ ట్రైబల్స్ కి ఏజెన్సీలో విద్యుత్ మీటర్లు జారీ చేయవద్దు

**చట్టం విరుద్ధంగా ఇప్పటివరకు జారీ చేసిన విద్యుత్ మీటర్లను తొలగించాలి**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** పాడేరు కలెక్టర్ గ్రీవెన్స్ నందు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఫిర్యాదు. శుక్రవారం నాడు ఆదివాసి సంక్షేమ పరిషత్ బృందం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కలెక్టర్ గ్రీవెన్స్ నందు అల్లూరి జిల్లా వ్యాప్తంగా నాన్ ట్రైబల్స్ కి ఎటువంటి విద్యుత్ మీటర్లు జారీ చేయవద్దని, అదేవిధంగా ఇప్పటివరకు ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా జారీ చేసిన విద్యుత్ మీటర్లు రద్దు చేయాలని కోరుతూ ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ అల్లూరి జిల్లా పూర్తిగా ఐదవ షెడ్యూల్ భూభాగంలో ఉన్నదని ఇక్కడ 1/59- 1/70 చట్టాలు అమలులో ఉన్నాయని అయినప్పటికీ పంచాయితీ రెవెన్యూ అధికారుల చేతి వాటల కారణంగా ఎన్ఓసీలు జారీ చేయటం వలన విద్యుత్ అధికారులు విద్యుత్ మీటర్లు జారీ చేస్తున్నారని ఏజెన్సీలో నాన్ ట్రైబల్స్ అక్రమ నిర్మాణాలు అక్రమ వ్యాపారాలు కొనసాగాలంటే వారికి ప్రధాన వనరు విద్యుత్, ఆ విద్యుత్ మీటర్లు జారీ చేయకుండా ఆపగలిగితే ఏజెన్సీ ప్రాంతాల్లో నాన్ ట్రైబల్ వలసలు అరికట్టవచ్చని ఆయన అన్నారు. బయట ప్రాంతాల నుంచి వలస వచ్చిన నాన్ ట్రైబల్స్ కు ప్రభుత్వాలు అన్ని రకాల వసతులు కల్పించడం మానుకోవాలని, ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘించి ప్రభుత్వ ఆదివాసి భూములు ఆక్రమించుకొని స్థిరనువాసాలు వ్యాపారాలు చేస్తున్న నాన్ ట్రైబల్స్ కి విద్యుత్ మంచినీటి సౌకర్యం, రోడ్ల సౌకర్యం, అన్ని రకాల గుర్తింపు కార్డులు జారీ చేయడం వలన చట్టం ఉల్లంఘించి ఏజెన్సీలోని స్థిరపడుతున్నారని దీని మూలాన ఆదివాసి చట్టాలు నీరుగారిపోతున్నాయని అంతేగాక వలస నాన్ ట్రైబల్స్ జనాభా పెరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. రాజ్యాంగ చట్టాలు అమలు చేయుటలో అధికారులు చిత్తశుద్ధి చూపించడం లేదని, చట్టాలను ఉల్లంఘించి వలస వచ్చిన నాన్ ట్రైబల్స్ కు సకల సౌకర్యాలు కల్పించడంలో మాత్రం ముందుంటున్నారని ఆయన మండి పడ్డారు. నేటికీ ఏజెన్సీ ప్రాంతాల్లో సరైన రోడ్డు సౌకర్యం, త్రాగునీరు సౌకర్యాలు, విద్యుత్ సౌకర్యం, విద్య వైద్యం అందని గ్రామాలు కోకొల్లలు గా ఉన్నాయని అటువంటి



గ్రామాలను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వాలు, అధికారులు విఫలమవుతున్నారని వలసవాదులకు మాత్రం అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా వలసవాదులకు ప్రభుత్వాలు సౌకర్యాలు కల్పించడం మానేసి స్థానిక ఆదివాసి గుడెలను అభివృద్ధి పరచాలని వలస నాన్ ట్రైబర్స్ కు విద్యుత్ మీటర్లు రద్దు చేయాలని ఇకపై ఎటువంటి విద్యుత్ మీటర్లు జారీ చేయవద్దని ఆయన అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ కార్యకర్తల పాల్గొన్నారు

# గూడ ఆశ్రమ పాఠశాల గోడ పక్కనే చెత్తకుప్పలు

**విద్యార్థుల ఆరోగ్యం ప్రమాదంలో గ్రామస్థుల అభ్యర్థనలు పట్టించుకోని అధికారులు**

**సామాన్యుడి అస్త్రం హుకుంపేట :** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం గూడ పంచాయతీ పరిధిలోని గూడ ప్రభుత్వ గిరిజన వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల (గర్ల్స్) పక్కనే చెత్త కుప్పలు పేరుకుపోవడంతో విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల బారి గోడకు ఆనుకొని భారీగా పేరుకున్న చెత్త నుంచి దుర్వాసన వ్యాపించి విద్యార్థుల ఆరోగ్యంపై తీవ్ర ముప్పు నెలకొన్నదని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గూడ గ్రామంతో పాటు కాంతిలి, బర్మన్ గూడ, హుకుంపేట వైపునకు వెళ్తున్న ప్రజలు ఇదే రోడ్డుని ఉపయోగించాల్సి రావడంతో ప్రతిరోజూ చెత్త దుర్వాసన, దోమల సమస్య, రహదారి ఇబ్బందులు భరించాల్సి వస్తున్నదని వారు మండిపడుతున్నారు. గ్రామస్థులైన పలువురు మాట్లాడుతూ, "ఎన్ని సార్లు పాఠశాల సిబ్బంది, పంచాయతీ అధికారులకు చెప్పినా సరైన చర్యలు తీసుకునే పరిస్థితే కనిపించడం లేదు. సమస్య రోజు రోజుకు మరింత తీవ్రమవుతోంది" అని వాపోయారు. విద్యార్థులు చదువుకునే ప్రదేశం వద్ద ఇంత పెద్ద మొత్తంలో చెత్త పేరుకుపోవడం వల్ల అనారోగ్య సమస్యలు పెరిగే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. దోమలు, దుష్టవాసన, కాలుష్యం రోజు రోజుకు పెరుగుతున్నాయని వారు ఆరోపించారు. స్థానిక ప్రజలు పంచాయతీ, గ్రామ అభివృద్ధి అధికారులకు పిలుపునిస్తూ, "చెత్త నిర్వహణపై తక్షణ చర్యలు తీసుకుని, పాఠశాల




ప్రాంగణం మరియు రహదారిని పరిశుభ్రంగా ఉంచాలని" విజ్ఞప్తి చేస్తున్నారు. మండల స్థాయిలో అధికారులు ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## దుర్గాకాలనీ అంగన్వాడీ కేంద్రంలో పరిశీలన



**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** జమ్మికుంట మున్సిపల్ పరిధి ఆరోగ్య ఉపకేంద్రం2 పరిధిలోని దుర్గాకాలనీ అంగన్వాడీ సెంటర్లో జరుగుతున్న యూనివర్సల్ ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని హుజురాబాద్ డిప్యూటీ డాక్టర్ చందు శుక్రవారం పరిశీలించారు. వ్యాక్సినేషన్ నిర్వహణ, రికార్డులను పరిశీలించిన ఆయన, వ్యాక్సిన్ కోసం వచ్చిన చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. వ్యాక్సినేషన్‌ను షెడ్యూల్‌కు అనుగుణంగా వేయించుకోవడం వల్ల పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరిగి అనారోగ్య సమస్యలు దూరంగా ఉంటాయని ఆయన సూచించారు.తరువాత కేంద్రంలోని పిల్లలను పరిశీలించిన డాక్టర్ చందు, పిల్లల వయసుకు తగ్గ బరువు, ఎత్తు ఉండేలా తగిన పౌష్టికాహారం అందించాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ మహెూన్నత పటేల్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, మంజుల, రజిత, అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు

## కీర్తిశేషులు అనంతుల సీతారాములు జ్ఞాపకార్థం

**ఈరోజు వారి కుమారులు తెలంగాణ జాగృతి రాష్ట్ర సీనియర్ నాయకులు అనంతుల ఆంజనేయులు (అంజి మామ) జనగామ జిల్లా ఆసుపత్రి నందు వైద్యం కోసం వచ్చిన ప్రజలకు ఒక పూట ఆకలి తీర్చి ఘనంగా తమ తండ్రిని స్మరించుకున్నారు**

**సామాన్యుడి అస్త్రం జనగామ :** కీర్తిశేషులు అనంతుల సీతారాములు జ్ఞాపకార్థం ఈరోజు వారి కుమారులు తెలంగాణ జాగృతి రాష్ట్ర సీనియర్ నాయకులు అనంతుల ఆంజనేయులు (అంజి మామ) జనగామ జిల్లా ఆసుపత్రి నందు వైద్యం కోసం వచ్చిన ప్రజలకు ఒక పూట ఆకలి తీర్చి ఘనంగా తమ తండ్రిని స్మరించుకున్నారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ సేవ కార్యక్రమాల్లో ఈరోజు భారతదేశంలో ఆకలి చావులు



లేకుండా నియంత్రణ లక్ష్యంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతులు అంజి మామ కు జనగామ అమ్మ ఫౌండేషన్ టీం తరఫున ధన్యవాదాలు తెలియజేశారు ప్రతి ఒక్కరూ మీ మీ గ్రామ స్థాయిలో మండల స్థాయిలో నియోజకవర్గస్థాయిలో నిరుపేద కుటుంబాలకు నిరాశ్రయులకు అనాథలకు ఒక పూట ఆకలిని తీర్చి మానవత్వాన్ని చాటుకోవాలని ఇప్పుడున్న యువత ప్రజలు దాతలు ముందుకు రావాలని కోరారు జనగామ అమ్మ క్యాంటీన్ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమానికి దాతలు మీ వంతు సహకారంగా నిత్యవసర సరుకులు బియ్యము కూరగాయలు అందించి మానవత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో జనగామ అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, పండుగ నరేష్, టోనీ, ఉల్లింగుల మణి, తుంగ సతీష్, బింగి నరసింహులు, ఖాతా విజయ్, ఖాతా రాజు, తదితరులు పాల్గొన్నారు

## ఒరిస్సా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ పర్యటన సందర్భంగా ఘాట్ రోడ్ నందు భారీ వాహనాల రాకపోకలు నిషేధం







**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** ది.16.11.2025 తేదీన, అల్లూరి జిల్లా, పాడేరు పోలీసు స్టేషన్ పరిధిలోని చింతలవీధి నందు ఒరిస్సా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మోహన్ చరణ్ మజ్జి చేతులు మీదుగా స్వాతంత్ర సమరయోదుడు బిర్సా ముండ విగ్రహ ప్రారంబోత్సవ జరగనున్నది, తదనంతరం స్థానిక ప్రజలతో జూనియర్ కాలేజీ ప్రాంగణంలో బహిరంగ సభ జరగనున్నది. ఈ సందర్భంగా పాడేరు ఘాట్ రోడ్ నందు భారీ వాహనాల రాకపోకలు ను పూర్తిగా ఈ రోజు సాయంత్రం 6 గం'ల నుండి రేపు సాయంత్రం 6 గం'ల వరకు వరకు నిషేదించామని అమిత్ బర్దర్, ఐ పి ఎస్, సూపరింటెండెంట్ అఫ్ పోలీస్, అల్లూరి జిల్లా తెలిపారు.అదేవిధంగా, చింతలవీధి విగ్రహ పరిసర ప్రాంతాలలో మరియు సభా ప్రాంగణంలో, వి.వి.ఐ.పి. ప్రయాణించు మార్గాలలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది. పార్కింగ్ ప్రదేశాలు, పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమం శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించడం జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం. ఈ నేపథ్యంలో, క్రింది భద్రతా ఏర్పాట్లు చేయబడ్డాయి: సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ వారి కార్యాలయం, అల్లూరి సీతారామ రాజు జిల్లా, పాడేరు.

# హుకుంపేట సచివాలయం ముందు 'పాత పాలన' నీడలు

**కొత్త భవనానికి పాత బోర్డు అధికారుల అంధ పరిపాలనపై మండిపడుతున్న ప్రజలు**




**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** హుకుంపేట మండల కేంద్రంలో కొత్తగా ప్రారంభించిన సచివాలయ భవనం మొదటి నుంచే విమర్శల వలయంలో పడింది. ప్రభుత్వం మారి రెండేళ్లు దాటినా, అధికారులు మాత్రం ఇంకా పాత పాలన గుర్తుల నుంచి బయటపడలేకపోయారనే వాస్తవాన్ని ఈ సంఘటన మరొక్కసారి రుజువు చేసింది. కొత్త భవనానికే ఆనుకుని ఉన్న గోడపై పాత నవరత్నాల బోర్డు, పూర్వ ముఖ్యమంత్రి ఫోటో స్పష్టంగా కనిపిస్తుండటం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

**కొత్త భవనం పాత చిహ్నం: పరిపాలనా నిర్లక్ష్యానికి ప్రత్యక్ష నిదర్శనం**

ఉన్నతాధికారుల సమక్షంలో ఘనంగా ఆవిష్కరించిన ఈ సచివాలయ భవనం పక్కనే పాత ప్రభుత్వ చిహ్నాలు అలాగే ఉండటం, అధికార యంత్రాంగంలోని అలసత్వపు ధోరణిని బట్టబయలు చేస్తోంది. భవనం నిర్మాణం, ప్రారంభోత్సవ ఏర్పాట్లపై హడావుడి చేసిన అధికారులు, రాజకీయ ప్రోటోకాల్‌ను పరిశీలించడంలో మాత్రం పూర్తిగా విఫలమయ్యారు. "ప్రస్తుత పాలన ప్రతిష్టకు ప్రతిరూపంగా ఉండాల్సిన ప్రభుత్వ భవనం, పాత పాలన బోర్డుతో నిలబడటం ఏ రీతినైనా అనవసరం, అనుచితం" అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**'గమనించలేదు'నా 'పట్టించుకోలేదు'నా ప్రజలలో పెరిగిన ఆగ్రహం**

అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులతో కలసి నిర్వహించిన భవన ఆవిష్కరణ కార్యక్రమంలో ఈ పాత బోర్డు ఎవరూ గమనించకపోవడం ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తికి దారి తీసింది. "ఒక ప్రభుత్వ భవనం ప్రారంభించే ముందు చుట్టుపక్కల రాజకీయ చిహ్నాల పరిశీలన కనీస పరిపాలనా బాధ్యత. ఇది కూడా గుర్తించలేని పరిస్థితి ఏర్పడటం అధికార అంధత్వం కాదా?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్థానిక ప్రజలు, అధికారపక్ష నాయకులు ఈ విషయంలో ఉన్నతాధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. "భవనం వేగంగా ఓపెన్ చేయడమే కాదు ప్రభుత్వ గౌరవాన్ని కాపాడే చిన్న అంశాల్లోనూ చురుకుదనం చూపాలి" అని వారు స్పష్టం చేస్తున్నారు.

**సచివాలయంలో మార్పులు తప్పనిసరి: ప్రజల డిమాండ్**

స్థానికులు ఏకస్వరం చెబుతున్న దాంట్లో ఒక్కటి పాత పాలన గుర్తులు వెంటనే తొలగించి, ప్రస్తుత ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా భవనం పరిసరాలను సరిచేయాలి. సచివాలయం అంటే ప్రజలకు ప్రభుత్వం దగ్గరగా ఉందనే భావన కలిగించే స్థలం. అలాంటి కీలక భవనం వద్ద పాత పాలనా చిహ్నాలు కనిపించడం పరిపాలన పట్ల నమ్మకాన్ని దెబ్బతీస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు.

# గిరిజనుల స్వాతంత్ర్య సమరయోధుల జ్ఞాపకార్థం జన జాతీయ గౌరవ దివాస ఉత్సవాలు





**మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ ఎఫైర్స్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ రాహుల్ కురాన**

**గిరిజనులు తెలివి ధైర్యం, మంచి నడవడిక కలవారు**

**పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీ పూజ**

**సామాన్యుడి అస్త్రం పాడేరు:** జన జాతీయ గౌరవ దివాస్ మహోత్సవాలు గిరిజనుల స్వాతంత్ర సమరయోధుల జ్ఞాపకార్థం భారతదేశం యావత్తు జరుపుకుంటుందని మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ ఎఫైర్స్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ రాహుల్ పురానా పేర్కొన్నారు. శనివారం స్థానిక సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో 150 వ బిర్సా ముండా జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మినిస్టర్ ఆఫ్ ట్రైబల్ ఎఫైర్స్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ రాహుల్కురానా కు ఘన స్వాగతం పలికారు. ముందుగా సమీకృత గురుజనాభివృద్ధి సంస్థ ఆవరణలో బిర్సాముండా విగ్రహానికి ముఖ్యఅతిథి, ఐటీడీఏ పీవో పూలమాలలు వేసి నివాళులు అర్పించి అక్కడ నుంచి గిరిజనుల నృత్యాలతో ఐటీడీఏ సమావేశం నందు చేరుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు ముందుకు తీసుకు వచ్చిందని తెలిపారు. గిరిజనులందరూ సంక్షేమ పథకాలు తెలుసుకొని అభివృద్ధి వైపు పయనించాలని ఆకాంక్షించారు. విల్నరబుల్ పివి టీజీ గ్రామాల ప్రత్యేక అభివృద్ధి కోసం ప్రతి గ్రామంలో ధర్తీ అభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలియజేశారు. పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమని శ్రీ పూజ మాట్లాడుతూ గిరిజనులందరూ తెలివి ధైర్యం, మంచి నడిబడికి కలవాలని పేర్కొన్నారు. జన జాతీయ గౌరవ దివాస్ ఉత్సవాలు దేశాన్ని అన్ని విధాల ముందుకు తీసుకుని వెళ్లే గిరిజనుల ప్రజలకు ఇస్తున్న గౌరవం అని తెలిపారు. ఈ ఉత్సవాలు నవంబర్ 1 నుండి 15వ తారీకు వరకు వివిధ కార్యకలాపాలతో ఘనంగా నిర్వహించామని అన్నారు. ఈ ఉత్సవాలలో దాదాపు 3 వేల ఈవెంట్స్ నిర్వహించామని తెలిపారు. అందులో భాగంగా గిరిజనులలో స్వాతంత్ర సమరయోధుల గురించి తెలుసుకోవడం, గిరిజనుల ఆచారాలు సంస్కృతులు తెలుసుకోవడం వాటిపై చిత్రలేఖన పోటీలు నిర్వహించడం, గిరిజనుల తో మోక పార్లమెంటరీ నిర్వహించడం, గిరిజనులు వైద్య పద్ధతులు తో కలిసి ఆధునిక పద్ధతులు నేర్చుకునే విధంగా వర్క్ షాప్స్ కండక్ట్ చేశామని తెలియజేశారు. గిరిజనలందరూ ధైర్యంగా ముందుకు వచ్చి ఇక్కడ పండే ముడి సరుకులతో వ్యాపారాలు చేయవచ్చని దానికి కావలసిన సహకారం ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. గిరిజనులు చదువుకొని ఇక్కడే ఉద్యోగం చేయాలి అనే పట్టుదల వీడి దేశం నలమూలల మన ఉనికినీ తెలియజేస్తూ అభివృద్ధి చెందచ్చని సూచించారు. జిల్లా అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు తోడ్పడతాయని వాటితో పాటు ప్రజలు సహకరించి అభివృద్ధి పయనం వైపు నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రధానమంత్రి కార్యక్రమాన్ని వీడియో లో వీక్షించారు. మాజీ ఎమ్మెల్యే గిద్దేశ్వరి మాట్లాడుతూ మనం గిరిజనులుగా పుట్టాను చాలా అదృష్టమని తెలిపారు. పూర్వం ఎన్నో బాధలు పడ్డాం మన పుట్టుకే ఎవరికీ తెలియనట్టు స్థాయి నుండి మనకు ఎన్నో అభివృద్ధి పథకాలు అందజేసే స్థాయి వరకు ఎదగడానికి కారణం గిరిజనుల స్వాతంత్ర సమరయోధులు అయిన బిర్సా ముండా అని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం వల్ల గిరిజనుల అభివృద్ధి చెందుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జానపద నృత్యం చైర్మన్ గంగులయ్య, గిరిజనుల మోర్చా భారతీయ రాష్ట్ర అధ్యక్షులు పాంగి రాజారావు, పాడేరు ఎంపీపీ రత్నకుమారి, ఐటీడీఏ పరిపాలన అధికారి హేమలత, జిల్లా అధికారులు, ఐటీడీఏ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆరోగ్యంపై దృష్టి సారించిన స్వచ్ఛంద సంస్థలు

**"ఆదివాసీల ఆరోగ్య రక్షణలో మీ సేవలు అమూల్యం" డీఎంహెచ్ఓ డా. కృష్ణమూర్తి నాయక్**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి సీతారామరాజు :** అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజన ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయడానికి స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావడం అభినందనీయం అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి. కృష్ణమూర్తి నాయక్ అభిప్రాయపడ్డారు. ఈరోజు షేరిన్ అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సిల్ సొసైటీ చైర్మన్ మొస్య ప్రసన్న కుమారి, తన సిబ్బందితో కలిసి డీఎంహెచ్ఓ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. గ్రామాల్లో ప్రత్యక్ష సేవలు ఆరోగ్య అవగాహనపై విస్తృత వివరాలు ఈ సందర్భంగా చైర్మన్ మొస్య ప్రసన్న కుమారి మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీలలో ఇంకా ఆరోగ్యంపై అవగాహన లోపాలు తీవ్రంగా ఉన్నట్టు పేర్కొన్నారు.వారి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని పలు మండలాల గ్రామాలను సందర్శిస్తూ: కాలానుగుణంగా వచ్చే వ్యాధులపై అవగాహన గర్భిణీలకు అవసరమైన పౌష్టికాహారం రక్తహీనత నివారణ చర్యలు డోలి మోతల నియంత్రణ ప్రాథమిక వైద్య సేవల ప్రాధాన్యత మొదలైన అంశాలపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు, ఆరోగ్య సదస్సులు నిర్వహిస్తున్నట్టు వివరించారు. "సుదూర గ్రామాలు రోడ్డు లేని ప్రాంతాలు సేవలకై మీ సహకారం అత్యవసరం" డీఎంహెచ్ఓ జిల్లాలో గిరిజనులు ఎక్కువగా నివసించే సుదూర గ్రామాల పరిస్థితిని ప్రస్తావిస్తూ డీఎంహెచ్ఓ డా. కృష్ణమూర్తి నాయక్ పేర్కొన్నారు:అనేక గ్రామాలకు రోడ్డు వసతులు లేకపోవడం నిరక్షరాస్యత అధికంగా ఉండటం ఆరోగ్యంపై అపోహలు, అవగాహన లోపం వంటి సమస్యల వల్ల ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలు అన్ని చోట్లకు పూర్తిగా చేరడం సవాలుగా మారిందని అన్నారు. ఈ నేపథ్యంలో స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం జిల్లాకు ఎంతో మేలు చేస్తుందని ఆయన అభినందించారు. "మాతాశిశు ఆరోగ్యం, ప్రభుత్వ వైద్య పథకాలు, మలేరియాడెంగ్యూ వంటి వ్యాధుల నివారణపై స్వచ్ఛంద సంస్థలు గ్రామల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరుతున్నాం" అని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. కృష్ణమూర్తి నాయక్, షేరిన్ అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సిల్ సొసైటీ చైర్మన్ మొస్య ప్రసన్న కుమారి, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## కుమ్మరిపుట్‌లో 'స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర'కు గురుకుల విద్యార్థినిల ముందడుగు

**పరిశుభ్రతే పథం అవగాహనకే అంకితంలి**

**పాడేరు గురుకుల కళాశాల విద్యార్థినిల సేవా స్ఫూర్తికి గ్రామస్తుల ప్రశంసలు**





**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు గురుకుల కళాశాల లో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూడవ శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమానికి పాడేరు గురుకుల పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలు ఆదర్శప్రాయంగా స్పందించారు. ఉదయం మొదలుకొని కుమ్మరిపుట్ గ్రామానికి చేరుకున్న విద్యార్థినులు పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టి గ్రామస్తులకు శ్రద్ధగల సందేశాన్ని అందించారు.గ్రామ పరిసరాల్లో పేరుకుపోయిన చెత్త చెదారం తొలగించి, రహదారులు, మైళ్ళు, సాంఘిక ప్రదేశాలను శుభ్రపరిచారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కళాశాల మైదానంలో మొక్కలు నాటుతూ, వాటి సంరక్షణపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినులందరూ 'స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర' ప్రతిజ్ఞ చేయడం విశేషం. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కె. ధనలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ పద్మ, సీనియర్ అధ్యాపకురాలు రామలక్ష్మి, ఏఎన్ఎం నిర్మల, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి. సితార, ఇతర బోధక, అబోధక సిబ్బంది పాల్గొని విద్యార్థినులకు ప్రోత్సాహాన్ని అందించారు. గ్రామ పరిశుభ్రతపై యువత చూపిన నిబద్ధత గ్రామ ప్రజల్లో విశేషమైన చైతన్యం కలిగించిందని స్థానికులు అభినందిస్తున్నారు.

## రైతుల ఆత్మనిర్భరతకు మరొక అడుగు

**అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా పవర్ టిల్లర్స్ పంపిణీలిలి**



**సామాన్యుడి అస్త్రం సీతారామరాజు జిల్లా:** హుకుంపేట మండలం గన్నేరుపుట్టు పంచాయతీ కేంద్రంగా జరిగిన కార్యక్రమంలో అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పవర్ టిల్లర్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సామూహిక కార్యక్రమంలో రైతులకు వ్యవసాయ పరిజ్ఞానం మరియు ఆధునిక పరికరాల వినియోగంపై అవగాహన కల్పించారు. ఏకలవ్య సంస్థ చీకుమద్దుల, గన్నేరుపుట్టు పంచాయితీల పరిధిలో ఉన్న 16 గ్రామాల రైతులకు వాటర్‌షెడ్ కార్యక్రమం కింద సుమారు రూ.2 కోట్ల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా, ఒక్కొక్కటి రూ.1,06,000 విలువ కలిగిన 16 పవర్ టిల్లర్లు పంపిణీ చేయడం విశేషం. కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ"ఏకలవ్య ఫౌండేషన్ అందించిన ఆర్థిక సహాయం, సంస్థతో కలిసి రైతులు చూపుతున్న భాగస్వామ్యం అభినందనీయం. చెరువుల అభివృద్ధి, వాటర్ పైప్ లైన్లు, చిన్న వ్యాపారాలు, సాగు పనులు ఆల్ రౌండ్ అభివృద్ధి ద్వారా రైతులు ఆర్థికంగా మరింత ముందుకు సాగాలి" అని సూచించారు. వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు మాట్లాడుతూ "రైతులు పరిజ్ఞానం పెంచుకుని ఐక్యంగా పనిచేస్తే అద్భుతాలు సాధించగలరు. ఆధునిక పరికరాల వినియోగం ద్వారా పంటల ఉత్పాదకత పెరిగి ఆదాయం పెరుగుతుంది" అని తెలిపారు. కార్యక్రమంలో చీకుమద్దుల సర్పంచ్ సూకూరు బొంజన్న దొర, హుకుంపేట ఎంపీడీవో, ఏవో, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా పాడేరు నియోజకవర్గం చింతపల్లిలో అల్లూరి జిల్లా విలేకరులకు పునశ్చరణ తరగతులు.



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** రాష్ట్రప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ నేటి సమాజానికి విలువలతో కూడిన జర్నలిజం ఎంతో అవసరమని ఏ.పీ,ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ పిలుపునిచ్చారు. సి.ఆర్.మీడియా ( ప్రెస్ అకాడమీ) ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఏ.పీ.యూ.డబ్ల్యూ.జే చింతపల్లి ప్రెస్ క్లబ్ సారథ్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా గ్రామీణ ప్రాంత విలేకరుల పునశ్చరణ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా ప్రారంభించారు.స్థానిక చింతపల్లి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో రెండు రోజులు పాటు నిర్వహించనున్న పునశ్చరణ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన సి.ఆర్. మీడియా, అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఎప్పుడు నిత్య అభ్యాసకులుగా విషయ పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలని సూచించారు. లీడర్ పత్రికా సంపాదకులు వివి రమణమూర్తి పరిశోధనాత్మక జర్నలిజం విధి విధానాలను పరిశోధనాత్మక విశ్లేషణలు వార్తల సేకరణపై వివరించారు.ఆంధ్ర యూనివర్సిటీ హెడ్.ఆఫ్.ది డిపార్ట్మెంట్ రిటైర్డ్ జర్నలిజం అధ్యాపకులు బాబివర్ధన్, క్రైమ్,వార్తల్లో పాటించాల్సిన మెళకువలు, ఏ.ఏ వార్తలు క్రైమ్ వార్తలు పరిధిలోకి వస్తాయనే విషయాలను విపులంగా వివరించారు.ఐజేయు సెక్రటరీ జనరల్,సీనియర్ పాత్రికేయులు నుండి సోమసుందర్ జర్నలిజం లో నైతిక విలువలు, జర్నలిస్టులు అవలంబించాల్సిన విధి విధానాలు కూలంకషంగా వివరించారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి.సతీష్,డి పద్మరాజు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు వనరాజు, ఎలక్ట్రాన్ మీడియా ప్రధాన కార్యదర్శి కే.ఏ రాజు, ఏ.పీ.యూడబ్ల్యూ.జే రాష్ట్ర కార్యదర్శి సిహెచ్‌వీఎల్ స్వామి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజు,ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యదర్శి చింతల కిషోర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్,విశాఖ జిల్లా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్ర రావు, అనకాపల్లి జిల్లా ఏ.పీ.డబ్ల్యు.జే అధ్యక్షులు జోగినాయుడు,సీనియర్ పాత్రికేయులు నాగేశ్వరరావు స్థానిక ఎంపీ.డీ.వో తో పాటు చింతపల్లి ప్రెస్ క్లబ్ పరిధి ఈ కార్యక్రమంలో భారీగా పాల్గొన్న పాత్రికేయులు పాల్గొన్నారు.

# రోడ్డు సౌకర్యం లేక గిరిజనులు ఇబ్బందులు





**సామాన్యుడి అస్త్రం అల్లూరి సీతారామరాజు జిల్లా.** రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం ఆధునిక కాలం లో స్వాతంత్ర్యం వచ్చి దశబ్దాలు దాతుతున్న గిరిజనాభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే చందం కు పైన చెప్పిన ఈ రెండు గ్రామాలు ఉదాహరణ అని చెప్పొచ్చు. ఈ రెండు ఒకటి లింగవరం గ్రామం పునరావాసం ముందు దేవీపట్నం గ్రామ పంచాయతీ లో మారుమూల శివారు గ్రామం కాగా కుటకరాయి, చొప్పకొండ పంచాయితీ లోని కుగ్రామం. పాపికొండలు అభయారణ్యం లో ఈ రెండు గ్రామాల్లో కొండ రెడ్డులు సామాజిక వర్గాలుకు చెందిన పి వి టి గిరిజనులే నివాసం ఉంటున్నారు. వీరు కట్టు బొట్టు ఆహార శైలి భిన్నంగా ఉంటుంది. ప్రభుత్వం అందించే వాటి కన్నా వారు పండించుకొనే వాటినే ఆధారంగా వీళ్ళు జీవిస్తారు. ఆ గ్రామానికి ఎన్నో మార్లు రోడ్డు వేశారు. ఎత్తయినా ప్రదేశం లో ఎత్తు పల్లాలు అధికం గా ఉన్న కారణం గానో కాంట్రాక్టర్ నిర్వాహకం వలనో వేసిన రోడ్లు మూన్నాళ్ళ ముచ్చటగా మారి అనతికాలం లోనే శిదిలావస్థ కు చేరి పాదచ్చారులు కు కూడా దుర్భేజ్యంగా మారి రోడ్లు పాడై పోయాయి. ఇటీవల ఇరు గ్రామాల ప్రజలు ఐటిడిఏ పి ఓ ను కలసి రోడ్డు దుస్థితి ని వివరించి మా గ్రామాలకు రోడ్డు వేయండి అంటూ విన్నవించు కున్నారు. అత్సవసరఆరోగ్య పరిస్థితులు ఏర్పడితే అంతే సంగతులు ఆధునిక యుగంలో కూడా నాటు వైద్యం మీదే ఆధారపడి జీవించటం అలవాటైపోయింది. సర్కారు వైద్యం వీరికి అందని ద్రాక్ష లా మారిదంటే అతిశయోక్తి గాదు. విద్య వారంలో మూడు రోజులే మరో మూడు రోజులు పంతులు గారి దయాదాక్షిణ్యాల పై ఆధార పడి ఉంటుంది. ప్రభుత్వం, అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం పరిపాటి. రోడ్డు లు సరిగ్గా లేక అభివృద్ధి నిరోధకాలు మారిన నేపథ్యంలో లో ఇటీవల అధికారులను కలసి నప్పుడు తమ గ్రామాలకు రోడ్డు సదుపాయం కల్పించమని గిరిజనులు కోరినట్టు తెలిసింది. వారి విజ్ఞప్తి ఏలిన ఇకనైనా వింటారా వేచి చూడాలి.

# ఘనంగా భగవాన్ బిర్సా ముండా 150 వ,జయంతి వేడుకలు.



పూల మాలలుతో జన జాతీయ గౌరవ దివాస్ భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి ఘన నివాళి అర్పించిన ప్రభుత్వ అధికారులు,ఆదివాసి ప్రజలు.



**సామాన్యుడి అస్త్రం దేవీపట్నం.** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంనియోజకవర్గం, దేవీపట్నం మండలందేవారం గ్రామ పంచాయితీ పరిధిలోని పోతవరం గ్రామంలోని పాత రైతు భరోసా కేంద్రంలో అధికారికంగా నిర్వహించిన ఆదివాసీ స్వాతంత్ర్య సమరయోధుడు,జన జాతీయ గౌరవ దివాస్ సందర్భంగా భగవాన్ బిర్సా ముండా 150 వ, జయంతి వేడుకలు సందర్భంగా ఘనంగా పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శరభవరం,దేవారం ఎంపిటీసీ సభ్యులు వైఎస్ఆర్సిపి యూత్ కన్వీనర్ తుర్రం జగదీష్ దొర మాట్లాడుతూ ఆనాడు రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా ఆదివాసి హక్కులు చట్టాలు పరిరక్షణ కోసం,భూమి,నీరు,అడవి సహజ సంపదల పరిరక్షణ కోసం,ఆదివాసి సంస్కృతి పరిరక్షణ కోసం అమాయక ఆదివాసీలను చైతన్యం చేసి బ్రిటిష్ వారితో యుద్ధం చేసి వీరమరణం పొందిన భగవాన్ బిర్సా ముండా నేటితరం ఆదివాసీ యువతీ యువకులకు ఆదర్శం అన్నారు. గ్రామపంచాయతీ సెక్రటరీ మణికంఠ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం కోసం మొట్టమొదట పోరాడిన యోధులు ఆదివాసులే అన్నారు. నేడు జన జాతీయ గౌరవ దివాస్ భగవాన్ బిర్సా ముండా జయంతి 150వ సందర్భంగా వారి పోరాట స్ఫూర్తిని స్మరించుకోవడం, జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం ద్వారా ఆదివాసీ పోరాటయోధుల ఆత్మగౌరవం, కీర్తి ప్రతిష్టలు ప్రపంచానికి తెలుస్తాయన్నారు. చదువు ఒక్కటే ఎవరినైనా ఉన్నత స్థానంలో నిలబెడుతుందన్నారు.ఈ ప్రపంచాన్ని మార్చగలగే ఒకే ఒక్క ఆయుధం చదువు అన్నారు .గ్రామీణ ప్రాంతాల్లో ఆదివాసి పిల్లలందరూ చదువు కునేందుకు ప్రోత్సహించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.అలాగే ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ ఆదివాసీ పోరాటయోధులు పోరాడి సాధించిన 1917,1/59,1/70 మొదలైన భూమి చట్టాలు,పెసా చట్టం,అటవీ హక్కుల చట్టం,2013 పోలవరం భూ సేకరణ చట్టం మొదలైన చట్టాలు పటిష్టంగా అమలు కావాలంటే,భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్డ్,6వ షెడ్యూల్డ్ పటిష్టంగా అమలు కావాలంటే, ఆదివాసీలందరికీ నాయం జరగాలంటే ప్రత్యేక దేశం ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మరి కొంతమంది ప్రసంగించారు అన్నారు. ఈ కార్యక్రమంలో భారత్ ఆదివాసి పార్టీ దేవీపట్నం మండల అధ్యక్షులు చవలం విద్యాసాగర్,కారం రంగారావు,కలుం వెంకన్న దొర,చవలం పోచమ్మ వార్డ్ మెంబర్,కొమరం పెద్ద దొర,కారం సత్యనారాయణ దొర,మాజీ సొసైటీ చైర్మన్ తుర్రం రామకృష్ణ దొర,వార్డ్ మెంబర్ కలుం వెంకన్న దొర,కుంజం అబ్బులు దొర,గ్రామ కమిటీ యూత్ సభ్యులు కుంజం రామకృష్ణ దొర,కొమరం గణేష్ దొర ,కుంజం రామన్న దొర, అంగన్వాడి టీచర్లు,ఆశ వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ కారం లక్ష్మి,డ్వాక్రా గ్రూప్ మహిళలు, యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్టు

## కరేబియన్ దీవుల నుంచి వెబ్‌సైట్ నిర్వహణ

**హైదరాబాద్ :** సినిమాలను, వెబ్‌సిరీస్‌లను పైరసీ చేస్తూ వెబ్‌సైట్‌లో పెట్టిన ఐ బొమ్మ(ప్రస్తుతం బప్పమ్ టీవీ) నిర్వాహకుడు ఇమ్మడి రవిని పోలీసులు అరెస్టు చేశారు. పైరసీ విషయంలో పోలీసులకు గతంలో అతను సవాల్ చేశాడు. దమ్ముంటే పట్టుకోవాలని, అందరి పర్సనల్ వివరాలు బయట పెడతానంటూ బెదిరిం చాడు. ఈ బెదిరింపును పోలీసులు సీరియస్‌గా తీసుకొని ఇన్నిరోజులు కాపు కాసి ఆయన్ని పట్టుకున్నారు. హైదరాబాద్‌లోని కుకట్‌పల్లిలో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా విడుదలైన సినిమాలను అదే రోజు వెబ్‌సైట్‌లో పెడుతూ తీవ్ర చర్చనీయాంశమైందీ ఐ బొమ్మ పైరేడెట్ వెబ్‌సైట్. ఈ అంశం ప్రస్తావనకు వచ్చిన ప్రతిసారి కూడా ఈ వెబ్‌సైట్‌పేరు సినిమా నిర్మాతల మధ్య చర్చకు వచ్చేది. పోలీసులకు నిర్మాతల మండలి ఫిర్యాదులు చేసేది. కానీ ఇంత వరకు సీరియస్‌గా యాక్షన్ తీసుకున్నది లేదు. ఈ మధ్యకాలంలో సినిమా పరిశ్రమ నుంచి ఒత్తిడి రావడంతో పోలీసులు గట్టి చర్యలు ప్రారంభించారు. అందులో భాగంగా నెల రోజుల క్రితం కీలకమైన ఓ ముఠాను అరెస్టు చేశారు.ఐదుగురు సభ్యులు ఉన్న ముఠాను అరెస్టు చేసిన సందర్భంగా అప్పటి సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ పైరసీ వెబ్‌సైట్‌లు ఎలాంటి టెక్నాలజీ




ఉపయోగించినా సరే పట్టుకుంటామని అన్నారు. ముఖ్యంగా ఐ బొమ్మ వంటి సంస్థలను వదిలిపెట్టేదేలేదని హెచ్చరించారు. పోలీసులు ఈ హెచ్చరిక జారీ చేసిన వెంటనే ఐబొమ్మ పోలీసులకు సవాల్ చేసింది. దమ్ముంటే తమను పట్టుకోవాలని ఛాలెంజ్ చేసింది. తమను పట్టుకుంటే ఎవరిని ఎక్కడ ఫోకస్ చేయాలో తమకు తెలుసని చెప్పుకొచ్చింది. అంతే కాకుండా తమ దగ్గర చాలా మంది ప్రైవేటు డేటా ఉందంటూ బెదిరింపులకు దిగింది. మొత్తాన్ని ఇన్ని రోజులు విచారణ చేసిన పోలీసులు కీలక వ్యక్తిని అరెస్టు చేశారు. కరేబియన్ దీవుల్లో ఉంటూ అక్కడి నుంచి ఈ పైరసీ సినిమాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తూ వచ్చారు. ఫ్రాన్స్‌లో ఉంటూ సినిమా వాళ్లకు చుక్కలు చూపించాడు రవి. ఫ్రాన్స్ నుంచి వచ్చిన వెంటనే ఇతన్ని అదుపులోకి తీసుకున్నారు. థియేటర్లలో లేదా ఆయిలో సినిమా రిలీజ్ అయిన వెంటనే అప్‌లోడ్ చేస్తున్నాడు. దీనివల్ల సినిమా నిర్మాతలు భారీగా నష్టపోతున్నారు. ఇప్పటికే ఈ వెబ్‌సైట్‌పై వందల ఫిర్యాదులు ఉన్నాయి. వీళ్లంతా కూడా విదేశాల్లో ఉంటూ సినిమాలు పైరసీ చేస్తుండటంతో పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేక పోతున్నారు. అలాంటి వాళ్లు దేశానికి వచ్చినప్పుడు మాత్రమే అరెస్టు చేయగలుగుతున్నారు. పైరసీ ఈ స్థాయిలో పెరిగిపోవడానికి ఇది కూడా కారణమని పోలీసులు చెబుతున్నారు. రవి భార్య నుంచి విడాకులు తీసుకొని ఒంటరిగా ఉంటున్నాడు. ఫ్రాన్స్‌లో ఉంటూ వివిధ దేశాల్లో తన నెట్‌వర్క్‌ను విస్తరించాడు. మఖ్యంగా కరేబియన్ దీవుల నుంచి వెబ్‌సైట్‌ను మేనేజ్ చేస్తూ వచ్చాడు. ఈ విషయాలు తెలిసినప్పటికీ పోలీసులు ఏం చేయలేని పరిస్థితి ఏర్పడింది. మరోవైపు ఆయన్ని అరెస్టు చేసిన తర్వాత కీలక విషయాలు తెలుసుకున్నారు. అతని వద్ద లెటెస్ట్ సినిమాలకు సంబంధించిన వివరాలు, ప్రింట్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఆయన అకౌంట్‌లో ఉన్న 3 కోట్ల రూపాయలను కూడా అధికారులు ఫ్రీజ్ చేశారు

## అశోక హోటల్‌లో కేక్ మిక్సింగ్ ఫెస్ట్

**హైదరాబాద్ :** క్రిస్మస్ వేడుకలకు భాగ్యనగరం సిద్ధమవుతోంది. హైదరాబాద్ లకిడికపుల్ లోని అశోక హోటల్ లో కేక్ మిక్సింగ్ ఫెస్ట్ తో క్రిస్మస్ సంబరాలు ప్రారంభించారు. వివిధ రకాల డ్రై ఫ్రూట్స్, దేశీయ మద్యంతో పాటు ఖరీదైన వైన్ పోసి హోటల్ సిబ్బంది తో కలిసి ఎండి డాక్టర్ తేజస్విని రెడ్డి కేక్ మిక్సింగ్ చేశారు. ఈ సందర్భంగా హోటల్ సిబ్బంది ఉల్లాసంగా ఉత్సాహంగా పోటీపడి కేక్ మిక్స్ చేశారు. ఈ కేక్ మిక్సింగ్ను డిసెంబర్ రెండో వారం వరకు నానబెట్టి సోక్ చేసి చివరగా కేక్ తయారీని ప్రారంభిస్తామని హోటల్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జావేద్ తెలిపారు. ప్రత్యేకమైన మసాలాలు లవంగాలు ఇలాచీ పొడర్ను అందులో వేసి ఆల్కహాల్ తో కలిపి మిశ్రమాన్ని తయారు చేస్తామని తెలిపారు. నెలరోజులపాటు వేడిగా ఉండే ప్రదేశంలో ఈ మిశ్రమాన్ని ఉంచి కేకులు తయారు చేసి క్రిస్మస్ , న్యూ ఇయర్ సంబరాలు జరుపుతామని పేర్కొన్నారు. కేక్ మిక్సింగ్ చేయడం తమకు ఎంతో సంతోషంగా ఉందని... హోటల్లో ఉన్న సిబ్బంది మరియు యాజమాన్యం బంధాన్ని మరింత దృఢంగా చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. గత కొన్ని ఏళ్లుగా ఈ కేక్ మిక్సింగ్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు స్పష్టం చేశారు.

## బిర్సా ముండా 150వ జయంతి స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలకు అల్లూరి జిల్లా కలెక్టర్ హాజరు

హుకుంపేట మండలంలో నిర్వహణ విజయవంతం అధికారులతో కలెక్టర్ సమీక్ష



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ హుకుంపేట మండలాన్ని సందర్శించి, ఈరోజు జరిగిన రెండు ప్రధాన కార్యక్రమాలను జయప్రదం చేశారు. బిర్సా ముండా గారి 150వ జయంతి సందర్భంగా జరిగిన జాతీయ గిరిజన నాయకుల సేవలను స్మరించుకునే వేడుకలకు హాజరై, అనంతరం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర (వ్యక్తిగత సామాజిక పరిశుభ్రత) కార్యక్రమా నిర్వహణను పరిశీలించారు.జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ వేడుకల్లో, కలెక్టర్ గిరిజనుల అభ్యున్నతికి బిర్సా ముండా చేసిన పోరాటాలను స్మరించుకున్నారు. “గిరిజన సమాజానికి స్వాభిమానం, భూమి హక్కులు, స్వయం సమృద్ధి కోసం బిర్సా ముండా చేసిన త్యాగాలు నేటి తరానికి ప్రేరణ” అని కలెక్టర్ వివరించారు. తరువాత కలెక్టర్ హుకుంపేటలో జరుగుతున్న వ్యక్తిగత మరియు సామాజిక పరిశుభ్రత కార్యక్రమం పై సమీక్ష నిర్వహించి, గ్రామాల శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామీణ ప్రాంతాల్లో శుభ్రతను అలవాటు చేయడం, చెత్త నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో వివరిస్తూ, అధికారులు మరియు సిబ్బందికి దిశానిర్దేశాలు జారీ చేశారు. ఎంపీడీవో కార్యాలయం, హుకుంపేట ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు అభినందించారు. కలెక్టర్ పర్యటనతో మండలంలోని అభివృద్ధి విభాగాలకు మరింత చైతన్యం లభించినట్లు అధికారులు తెలిపారు.

## బిర్సా ముండా జయంతి ఉత్సాహంగా నిర్వహించిన ఈదులగుంది ఎంపీపీ స్కూల్

గిరిజన స్ఫూర్తికి అంకితమైన వేడుకలు విద్యార్థుల్లో దేశభక్తి జ్యోతి ఈదుల గొంది ప్రధాన ఉపాధ్యాయులు, కొంతిలి,మోదకొండ మాస్టర్,




**..సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం శోభాకోట పంచాయతీ పరిధిలోని ఈదులగొంది ఎంపీపీ స్కూల్‌లో గిరిజన పోరాట యోధుడు, స్వాతంత్ర్య సమర వీరుడు బిర్సా ముండా జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు కె. మోదకొండ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిర్సా ముండా గిరిజనుల హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన మహనీయుడని, ఆయన జీవిత గాథ ప్రతి విద్యార్థికి ప్రేరణ కావాలని పేర్కొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, నినాదాలతో జయంతి వేడుకలకు మరింత అందాన్ని తీసుకువచ్చారు. అంతకుముందు బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేశారు. గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను దేశభక్తి, సామాజిక నిబద్ధతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం సుసంపన్నంగా ముగిసింది.

## డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలంటూ డెమొక్రాటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ వినతి





**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని డెమొక్రాటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ నాయకులు యూనివర్సిటీ రిజిస్ట్రార్ రామచంద్రం కి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయడంలో ఆలస్యం కావడంతో ప్రైవేట్ విద్యాసంస్థలు రోజులు తరబడి బంద్‌కు పిలుపునిచ్చాయని, దాంతో కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని అనేక డిగ్రీ కళాశాలల్లో సిలబస్ పూర్తికాదని తెలిపారు.సిలబస్ పూర్తి కాకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని, పరీక్షలు ఇప్పుడే నిర్వహిస్తే ఉత్తీర్ణత శాతం గణనీయంగా పడిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల తుఫాన్ కారణంగా కూడా విద్యార్థులు చదువులో అంతరాయం ఎదుర్కొన్నారని పేర్కొన్నారు.ఈ పరిస్థితుల్లో విద్యార్థుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని యూనివర్సిటీ అధికారులను డిమాండ్ చేశారు. డిమాండ్‌ను పరిష్కరించకపోతే పెద్దఎత్తున విద్యార్థి ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శశిధర్, అభినయ్, కార్తీక్ పాల్గొన్నారు




# అనుకున్నట్లే 'వారణాసి' టైటిల్ ఫిక్స్


ప్రస్తుతం ఎక్కడ చూసినా మహేశ్-రాజమౌళి 'గ్లోబ్ ట్రాటర్' ఈవెంట్ హడావుడి గురించే డిస్కషన్. హైదరాబాద్ శివారులో ఈ కార్యక్రమం భారీగానే ప్లాన్ చేశారు. అభిమానులతో పాటు వేలాదిమంది దీన్ని వీక్షిస్తున్నారు. అయితే ఈవెంట్ ప్రారంభంలోనే మూవీ టైటిల్ ఏంటనేది ప్రకటించేశారు. గత కొన్నిరోజుల నుంచి అనుకుంటున్నట్లే 'వారణాసి' అని ఫిక్స్ చేశారు. టైటిల్ గ్లింప్స్ వీడియోని ఈవెంట్ స్క్రీన్ పై ప్రసారం చేశారు. టైటిల్ గ్లింప్స్ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయిపోతోంది. గత కొన్నిరోజుల నుంచి రుద్ర, వారణాసి.. ఇలా పలు టైటిల్స్ వినిపించాయి. వీటిలో ఏది పెడతారా అనే డిస్కషన్ అయితే నడిచింది. ఫైనల్‌గా రాజమౌళి 'వారణాసి' అనే పేరుకే కట్టుబడి ఉన్నట్లు ఇప్పుడీ వీడియోతో క్లారిటీ వచ్చేసింది. ఇందులో మహేశ్ బాబు రుద్ర అనే పాత్రలో కనిపించబోతున్నాడు. ప్రియాంక చోప్రా, మందాకిని పాత్రలో.. పృథ్వీరాజ్ సుకుమారన్, కుంభ అనే విలన్‌గా కనిపిస్తాడు. వీళ్లు ముగ్గురు కాకుండా ఇంకెవరెవరు ఉన్నారనేది వీడియోలో రివీల్ చేస్తారేమో చూడాలి?

# దర్శకత్వంపై దృష్టి సారించిన రానా..



రామానాయుడు పెద్ద మనవడు రానా మొత్తానికీ తన చిరకాల కోరికను తీర్చుకోబోతున్నాడు. రామానాయుడు తన పెద్ద కొడుకు సురేశ్ బాబు ఇద్దరు పిల్లల్లో పెద్దవాడైన రానా ను దర్శకుడిని, చిన్న వాడైన అభిరామ్ ను హీరోను చేయాలని అనుకున్నారు. ఎందుకంటే తన కొడుకులిద్దరిలో సురేశ్ నిర్మాత కాగా వెంకటేశ్ హీరో. ఇద్దరూ ఎప్పుడూ మెగా ఫోన్ పట్టాలని అనుకోలేదు. అయితే రామానాయుడుకు మాత్రం చివరి వరకూ ఒక్క సినిమా అయినా డైరెక్ట్ చేయాలనే కోరిక ఉండేది. కానీ దానిని తీర్చుకోకుండానే ఆయన కన్నుమూశారు. రానా ను డైరెక్టర్ గా చూడాలని రామానాయుడు అనుకోవడానికి కారణం లేకపోలేదు. చిన్న వయసు నుండే రానా దర్శకత్వం మీద దృష్టి పెట్టాడు. కొన్ని డాక్యుమెంటరీలనూ తీశాడు. దాంతో ఎప్పటికైనా రానా మంచి దర్శకుడు అవుతాడని రామానాయుడు భావించారు. కానీ చిత్రంగా 'లీడర్' మూవీతో రానా హీరో అయిపోయాడు. ఆ తర్వాత నిర్మాతగా మారాడు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ తనకు నచ్చిన పనిని చేస్తూ ముందుకు సాగుతున్నాడు. అలానే రానా తమ్ముడు అభిరామ్ 'అహింస' మూవీతో హీరో అయ్యాడు.తాజాగా దుల్కర్ సల్మాన్ తో కలిసి రానా 'కాంత' సినిమాలో నటించాడు. అంతే కాదు దుల్కర్ తో పాటు దీనిని నిర్మించాడు. ఇందులో రానా నటుడిగా కొన్ని సినిమాలను వదులు కున్నాడు కూడా. ఈ నెల 14న 'కాంత' తెలుగు, తమిళ భాషల్లో విడుదల అవుతోంది. ఈ సందర్భంగా రానా దర్శకుడు కావాలనే తన కోరిక గురించి మాట్లాడుతూ..... వచ్చే నెల 14న తాను దర్శకత్వం వహించే సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియచేస్తానని చెప్పాడు.

# వంద కోట్ల డెబ్యూ.. ఎక్కడికి వెళ్లిపోయాడు?



తొలి సినిమాతోనే వంద కోట్ల వసూళ్లు రాబట్టడం అన్నది ఎంత పెద్ద బ్యాగ్రౌండ్ ఉన్న హీరోకైనా చాలా పెద్ద టార్గెట్టే. 'ఉప్పెన' సినిమాతో ఈ సెన్సేషనల్ ఫీట్ సాధించాడు వైష్ణవ్ తేజ్. ఆ సినిమా సక్సెస్ క్రెడిట్లో హీరోకు మేజర్ షేర్ ఇవ్వలేం కానీ.. డెబ్యూలోనే తన పేరు మీద వంద కోట్ల సినిమా ఉండడం మాత్రం తనకు పెద్ద ప్లస్ అనడంలో సందేహం లేదు. కానీ 'ఉప్పెన'తో వచ్చిన హైప్‌ను అతను సరిగా ఉపయోగించుకోలేకపోయాడు. వైష్ణవ్ రెండో చిత్రం 'కొండపొలం' దారుణమైన ఫలితాన్నందుకుంది. మూడో చిత్రం 'రంగ రంగ వైభవంగా', నాలుగో మూవీ 'ఆదికేశవ' ఒకదాన్ని మించి ఒకటి డిజాస్టర్లు అయ్యాయి. తొలి సినిమాతో వచ్చిన పేరు, మార్కెట్ మొత్తాన్ని తర్వాతి మూడు సినిమాలు తుడిచిపెట్టేసి వైష్ణవ్‌ను నేల మీదికి తెచ్చేశాయి. దీంతో తర్వాత ఎలాంటి సినిమా చేయాలనే విషయంలో అయోమయంలో పడిపోయాడీ మెగా కుర్రాడు. 'ఆది కేశవ' రిలీజై రెండేళ్లు కావస్తోంది. ఇప్పటిదాకా తన తర్వాతి సినిమాను వైష్ణవ్ ప్రకటించలేదు. అసలు ఈ రెండేళ్లలో తన కొత్త సినిమా గురించి ఏ కబురూ వినిపించకపోవడం ఆశ్చర్యకరం. మరీ ఇంత గ్యాప్ తీసుకుంటే ప్రేక్షకులు హీరోను మరిచిపోయే అవకాశముంది. కొత్త సినిమాకు బజ్ క్రియేట్ చేయడం కూడా కష్టమే. ఈ రెండేళ్లలో ఒక్క కథను కూడా ఓకే చేసి ముందుకు తీసుకెళ్లకపోయాడంటే వైష్ణవ్ అంత జాగ్రత్త పడుతున్నాడా.. లేక తన దగ్గరికి కథలు రావడం లేదా అన్నది ప్రశ్నార్థకం. ఐతే లేటెస్ట్‌గా వినిపిస్తున్న కబురేంటంటే.. అతను విక్రమ్ కుమార్ నుంచి నరేషన్ విన్నాడట. ఈ ప్రాజెక్టును సీరియస్‌గా పరిగణిస్తున్నాడట. విక్రమ్‌కు కూడా కెరీర్లో బాగా గ్యాప్ వచ్చింది. హలో, గ్యాంగ్ లీడర్, థాంక్యూ ఫ్లాపులతో అతను వెనుకబడిపోయాడు.

# జడేజా జోరుతో సఫారీలు డీలా.. తొలి టెస్టులో గెలుపు వాకిట భారత్!

ఈడెన్ గార్డెన్స్‌లో జతొలి టెస్టులో భారత్ పట్టుబిగించింది. ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా(4-29) స్పిన్ మ్యాజిక్‌తో దక్షిణాఫ్రికా బ్యాటర్లు తోకముడవగా మ్యాచ్ టీమిండియా గుప్పిట్లోకి వచ్చింది. తొలి ఇన్నింగ్స్‌లో స్వల్ప ఆధిక్యమే వచ్చినా.. స్పిన్ ద్వయం కుల్దీప్, జడ్డూలు తిప్పేయడంతో రెండో ఇన్నిగ్స్‌లోనూ పర్యాటక జట్టు ఆలౌట్ ప్రమాదంలో పడింది. ప్రధాన ఆటగాళ్లు చేతులెత్తేయగా కెప్టెన్ తెంబ బవుమా(29 నాటౌట్) పోరాడుతున్నాడు. రెండోరోజు మ్యాచ్‌ను శాసించిన భారత్ మూడో రోజే జయభేరి మోగించడం ఖాయం. సొంతగడ్డపై మరో టెస్టు సిరీస్‌లోనూ భారత జట్టు గెలుపు వాకిట నిలిచింది. ఈడెన్ గార్డెన్స్‌లో స్వల్ప స్కోర్లు నమోదైన మ్యాచ్‌లో.. బౌలర్ల జోరుతో టీమిండియా పట్టుబిగించింది. ఓవర్ నైట్ స్కోర్ 37/1తో ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్‌ను.. లెగ్ స్పిన్నర్ హర్మ్మాన్(4-30) దెబ్బకొట్టాడు. అతడి విజృంభణతో ప్రధాన ఆటగాళ్లు పెవిలియన్ చేరగా.. దక్షిణాఫ్రికాకు 30 పరుగుల ఆధిక్యం లభించింది. దాంతో.. రెండో ఇన్నింగ్స్‌లో గొప్పగా ఆడి మ్యాచ్‌లో నిలవాలనుకున్న సఫారీలకు రవీంద్ర జడేజా(4-29) దిమ్మదిరిగే షాకిచ్చాడు. అతడికి చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్(2-12) కూడా తోడవ్వగా పర్యాటక జట్టు కష్టాలు రెట్టింపయ్యాయి. మార్కో యాన్సెన్ జతగా తెంబా బవుమా(29 నాటౌట్) కాసేపు ప్రతిఘటించారు. కానీ, కుల్దీప్ ఓవర్లో పెద్ద షాట్‌కు యత్నించిన యాన్సెన్ స్లిప్‌లో రాహుల్ చేతికి చిక్కాడు. దాంతో.. ఏడో వికెట్ కోల్పోయిన సఫారీ టీమ్ ఆలౌట్ అంచున నిలిచింది. అయితే.. వెలుతురు లేమి కారణంగా మరో పది ఓవర్లకు ముందు ఆటను నిలిపివేశారు.




**తొలి వికెట్‌కు 57 రన్స్**

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌ను ధాటిగా ఆరంభించింది. ఓపెనర్లు రియాన్ రికెల్టన్(23) ఎడెన్ మర్క్‌రమ్(31)లు ధనాధన్ ఆడుతూ భారత్‌పై ఒత్తిడి పెంచాలనుకున్నారు. తొలి వికెట్‌కు 57 రన్స్ జోడించిన ఈ ద్వయాన్ని జస్ప్రీత్ బుమ్రా విడదీసి వికెట్ల వేటకు తెరతీశాడు. మొదట రికెల్టన్‌ను బౌల్డ్ చేసిన యార్కర్ కింగ్ ఆ తర్వాత.. మర్క్‌రమ్‌ను పెవిలియన్ పంపాడు. ఆ తర్వాత కెప్టెన్ తెంబా బవుమా(3)ను కుల్దీప్ యాదవ్ బోల్తా కొట్టించాడు. 82కే మూడు వికెట్లు పడిన వేళ.. కుర్రాళ్లు టోనీ బ్రిట్జ్(24), ట్రిస్టన్ స్టబ్స్(15 నాటౌట్) సఫారీ టీమ్‌ను ఆదుకున్నారు. వీరిద్దరూ కీలక రన్స్ జోడించి స్కోర్ వంద దాటించారు. అయితే.. ఈ జోడీని విడదీసిన బుమ్రా.. ఆ తర్వాత మరో రెండు వికెట్లు తీసి దక్షిణాఫ్రికా పతనాన్ని శాంసించాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా టెయిలెండర్ల సాయంతో స్టబ్స్ జట్టు స్కోర్ రెండొందలు దాటించాలనుకున్నాడు. కానీ.. హర్మర్, కేశవ్ మహరాజ్(0)లను ఔట్ చేసిన బుమ్రా 159కేసఫారీల ఇన్నింగ్స్ ముగించాడు.

## రస్సెల్, పథిరన, డికాక్ వేలంలోకి.. పది ఫ్రాంచైజీల రిటెన్షన్ జాబితా ఇదే..!



ఐపీఎల్ పందొమ్మిదో సీజన్ రీటెన్షన్‌లో స్టార్ ఆటగాళ్లకు షాక్ తగిలింది. జట్టుకు భారంగా మారిన పలువురు మ్యాచ్ విన్నర్లను ఫ్రాంచైజీలు మొహమాటం లేకుండా వదిలేశాయి. బిగ్ హిట్టర్లు, పేసర్లను రిలీజ్ చేసిన పది జట్లు వేలంలో కొత్తవాళ్లను కొనేందుకు సిద్ధమవుతున్నా యి. కొన్నాళ్లుగా నమ్మకంగా ఆడుతున్న ఆండ్రూ రస్సెల్, వెంకటేశ్ అయ్యర్‌ను కోల్‌కతా వద్దనుకుంది. చెన్నై సూపర్ కింగ్స్ ఏకంగా 11 మందిని పక్కన పెట్టేసింది. వీరిలో యువ పేసర్ క్వింటన్ మథీశ పథిరన ఒకడు. ఊహగానాలకు తెరదించుతూ విల్ జాక్స్‌ను ముంబై ఇండియన్స్ అట్టిపెట్టుకుంది. ప్రస్తుతం ఏ ఫ్రాంచైజీ ఎవరిని పంపించేసింది? ఎవరి వద్ద ఎన్ని కోట్ల పర్స్ ఉంది? అనే విషయాలు మీకోసం.. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ట్రేడింగ్ డీల్స్, ఆటగాళ్ల రీటెన్షన్ మునుపెన్నడూ లేనంత ఆసక్తి రేపుతోంది. కొన్ని సీజన్లుగా జట్టులో భాగమైన కీలక ఆటగాళ్లను రిలీజ్ చేశాయి ఫ్రాంచైజీలులు. సన్‌రైజర్స్ హైదరాబాద్ హెన్రిచ్ క్లాసెన్‌ను అట్టిపెట్టుకుంది. కానీ, స్పిన్నర్లు ఆడం జంపా, రాహుల్ చాహర్‌లను ఆరెంజ్ ఆర్మీ రిలీజ్ చేసింది. వేలానికి ముందే ట్రేడింగ్‌లో శార్దూల్ ఠాకూర్ ను లక్నో నుంచి రూ.2 కోట్లకు కొన్న ముంబై.. గుజరాత్ నుంచి రూ.2.6కోట్లకు షెర్ఫానే రూథర్‌ఫోర్డును దక్కించుకుంది. విల్ జాక్స్‌ను రీటైన్ చేసుకున్న ముంబై నలుగురు విదేశీ క్రికెటర్లను సాగనంపింది. ఇప్పుడు ఈ ఫ్రాంచైజీ వద్ద రూ.2.75 కోట్లు ఉన్నాయంతే. ఐపీఎల్‌లో దిగ్గజ టీమ్ అయిన చెన్నై సూపర్ కింగ్స్ టీమ్ అత్యధికంగా 11 మందిని వేలానికి పంపించనుంది. వీరిలో.. న్యూజిలాండ్ ద్వయం రచిన్ రవీంద్ర, డెవాన్ కాన్వేలతో పాటు విజయ్ శంకర్, దీపక్ హుడా, రాహుల్ త్రిపాఠిలను వదిలేసింది. ట్రేడ్ డీల్ ద్వారా రాజస్థాన్ నుంచి సంజూ శాంసన్‌ను కొన్న సీఎస్కే.. బదులుగా రవీంద్ర జడేజా, సామ్ కరన్‌లను ఇచ్చేసింది. డిసెంబర్ 16న జరుగబోయే వేలానికి రూ.43.4 కోట్లతో వెళ్లనుంది చెన్నై. ఎప్పుడు ఎలా ఆడుతాడో తెలియని గ్లెన్ మ్యాక్స్‌వెల్‌ను పంజాబ్ వదిలేసింది. అతడితో పాటు జోష్ ఇంగ్లిస్, . ఇప్పుడీ ఫ్రాంచైజీ పర్స్‌లో రూ.11.5 కోట్లు ఉన్నాయి.

కోల్‌కతా నైట్ రైడర్స్ : అట్టిపెట్టుకున్న ప్లేయర్లు %-% అజింక్యా రహానే, అంగ్‌క్రిష్ రఘువంశీ, అనుకుల్ రాయ్, మనీశ్ పాండే, రమన్‌దీప్ సింగ్, రింకూ సింగ్, రొవ్‌మన్ పావెల్, సునీల్ నరైన్, ఉమ్రాన్ మాలిక్, వైభవ్ అరోరా, వరుణ్ చక్రవర్తి.

వదిలేసిన ఆటగాళ్లు – వెంకటేశ్ అయ్యర్, అండ్రూ రస్సెల్, క్వింటన్ డికాక్, అన్రిజ్ నోర్జే, రహ్మానుల్లా గుర్బాజ్, స్పెన్సర్ జాన్సన్.

# స్పోర్ట్స్

## ఒక్క ఛాన్స్ ప్లీజ్: గిల్‌ను బతిమిలాడిన సిరాజ్.. కట్ చేస్తే..



టీమిండియా స్వదేశంలో సౌతాఫ్రికాతో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడుతోంది. ఇందులో భాగంగా ఇరుజట్ల మధ్య శుక్రవారం తొలి టెస్టు మొదలైంది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ మైదానం ఇందుకు వేదిక. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన సౌతాఫ్రికా తొలుత బ్యాటింగ్ ఎంచుకోగా.. భారత్.. సఫారీలను తొలి ఇన్నింగ్స్‌లో 159 పరుగులకే ఆలౌట్ చేసి సత్తా చాటింది. టీమిండియా ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఐదు వికెట్లతో చెలరేగగా.. మొహమ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్ చెరో రెండు.. అక్షర్ పటేల్ ఒక వికెట్ దక్కించుకున్నారు. అయితే, బుమ్రా ఆది నుంచే అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకోగా.. హైదరాబాదీ పేసర్ సిరాజ్ మాత్రం ధారాళంగా పరుగులు ఇచ్చుకున్నాడు. తొమ్మిది ఓవర్ల బౌలింగ్‌లో అప్పటికే 43 పరుగులు ఇచ్చేసిన సిరాజ్ మియా చేతికి ఆ తర్వాత బంతి రావడానికి చాలా సమయమే పట్టింది.

ఒకే ఓవర్లో రెండు

ఎట్టకేలకు తను వేసిన పదో ఓవర్లో సిరాజ్ అద్భుతం చేశాడు. సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 45వ ఓవర్లో బంతితో రంగంలోకి దిగిన ఈ రైటార్మ్ పేసర్.. తొలి బంతికి కైల్ వెరెన్నె(16)ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. అదే ఓవర్లో నాలుగో బంతికి మార్కో యాన్సెన్(0)ను బౌల్డ్ చేసి తన ఖాతాలో రెండో వికెట్ జమచేసుకున్నాడు.

ప్లీజ్.. ఒక్క ఓవర్ వేసే అవకాశం ఇవ్వు

ఈ నేపథ్యంలో శుక్రవారం నాటి తొలి రోజు ఆట తర్వాత సిరాజ్ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "ప్లీజ్.. ఒక్క ఓవర్ వేసే అవకాశం ఇవ్వు అని గిల్‌ను అడిగాను. అదే ఓవర్లో ఏకంగా రెండు వికెట్లు తీశాను" అని సిరాజ్ తెలిపాడు.

ఉమెన్ పవర్ ఉత్పత్తులు

అదే విధంగా బుమ్రా గురించి ప్రస్తావిస్తూ.. "వికెట్ తీయడానికి నేను ఇబ్బంది పడుతున్న సమయంలో జస్సీ భాయ్ వచ్చి.. స్టంప్స్ మీదకు బౌల్ చేయమని చెప్పాడు. ఎల్బీడబ్ల్యూ కోసం ట్రై చేయమన్నాడు. బౌల్డ్ చేయడం.. క్యాచ్‌లు పట్టడం.. ఇలా వికెట్ తీయడానికి చాలా ఆప్షన్లు ఉన్నాయని.. నన్ను కేవలం బౌలింగ్ మీద మాత్రమే దృష్టి పెట్టమని చెప్పాడు" అని సిరాజ్ పేర్కొన్నాడు. తాను నిరాశకు గురైన వేళ బుమ్రా తనలో ఆత్మవిశ్వాసం నింపాడని తెలిపాడు. కాగా.. సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో సిరాజ్ మొత్తంగా 12 ఓవర్లు బౌల్ చేసి 47 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు కూల్చాడు.

స్వల్ప ఆధిక్యం

కాగా తొలిరోజు సౌతాఫ్రికాను 159 పరుగులకు ఆలౌట్ చేసిన టీమిండియా.. శుక్రవారం ఆట ముగిసేసరికి వికెట్ నష్టానికి 37 పరుగులు చేసింది. ఈ క్రమంలో శనివారం నాటి రెండో ఆటలో భాగంగా 189 పరుగులకు ఆలౌట్ అయి.. ముప్పై పరుగుల స్వల్ప ఆధిక్యం సంపాదించింది. భారత బ్యాటర్లలో కేఎల్ రాహుల్ 39 పరుగులతో టాప్ రన్ స్కోరర్‌గా నిలిచాడు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.